# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 11, సెప్టెంబర్ 2022 | 16 పేజీలు




జోరు వాన ఓవైపు..
గణనాథుల హోరు మరోవైపు
ఆటపాటలతో ఆకట్టుకున్న
గణనాథుల శోభాయాత్ర
రాత్రి పొద్దు పోయేవరకు
కొనసాగిన నిమజ్జనం
సర్వమత సమ్మేళనానికి
ప్రతీక ఖమ్మం
రాష్ట్ర రవాణాశాఖ మంత్రి
పువ్వాడ అజయ్‌కుమార్



2 లో..

# వెళ్లి రావయ్యా..
# మళ్లీ రావయ్యా...

## గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు



**ఖమ్మంకల్చరల్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :** నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథులు శనివారం గంగమ్మ ఒడికి చేరుకున్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో వాడవాడలా పూజలు అందుకున్న గణపయ్యను ఉత్సాహంగా ఊరేగించారు. శోభాయమానంగా గణనాథులు ఖమ్మం పురవీధుల్లో భక్తులను కనువిందు చేశాయి. వందలాది గణపతులు ఒకటి తర్వాత ఒకటి వరుస క్రమంలో ఖమ్మం మున్నేరులో కన్నుల పండుగ నిమజ్జనం అయ్యాయి. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గాంధీచౌక్‌లో శోభాయాత్రను నిర్వహించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, జిల్లాకలెక్టర్ వి.పి.గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్, నగర కమిషనర్ మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ప్రజాప్రతినిధులు, బిజెపి నేతలు గణనాథులకు ఘనంగా వీడ్కోలు పలికారు.



2 లో..

# గోబెల్స్ ప్రచారాన్ని తిప్పికొట్టాలి

ఖమ్మంలో కొందరు పనికిమాలినవాళ్లున్నారు
తెరాస శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి
కుక్కలగుట్ట కోతుల గుట్టతో లింకా
మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**రఘునాథపాలెం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

**ఖమ్మంలో పనిలేని వెధవలు చాలా మంది ఉన్నారని, జిల్లాలో చేస్తున్న అభివృద్ధిని తట్టుకోలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని అలాంటి గోబెల్స్ ప్రచారాన్ని తిప్పికొట్టాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శనివారం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొన్నారు.**

అభివృద్ధి నిరోధక శక్తులపట్ల తెరాస శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. నోటికొచ్చినట్లు ఏది మాట్లాడితే అది కుదరదు, ప్రతి ఒక్క తెరాస కార్యకర్త సోషల్ మీడియా ప్రచారాన్ని అడ్డుకోవాలని సూచించారు. రఘునాథపాలెం రైతువేదిక వద్ద జరిగిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ సభలో మంత్రి పువ్వాడ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మట్టి తవ్వకాలమీద తీవ్రంగా స్పందించిన మంత్రి తనకు వస్తున్న మంచి ప్రజాదరణ చూసి తట్టుకోని కొందరు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో జరిగిన ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని బేరీజు వేసుకోవాలని అన్నారు. నేనేంటో ప్రతి

# ఏరియాలో 103 శాతం బొగ్గు ఉత్పత్తి

16లో...

- వివరాలు వెల్లడించిన జీఎం జక్కం రమేష్



2 లో..

# పేలిన.. ప్రెషర్ బాంబ్

ఆవు మృతి • మరో ఆవుకు తీవ్రగాయాలు

పోలీసులను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు అమర్చిన ప్రెషర్ బాంబును తొక్కడంతో అది పేలి శనివారం అడవులలో మేతకు వెళ్లిన ఒక ఆవు మృతి చెందగా మరో ఆవుకు తీవ్ర గాయాలయ్యాయి. చర్ల సీఐ బి.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. పూసుగుప్పలోని పోలీసు క్యాంపునకు చెందిన సిఆర్పీఎఫ్ పోలీసులను లక్ష్యంగా చేసుకొని నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ప్రెషర్ బాంబు పేలి పూసుగుప్ప గ్రామంలోని ఆదివాసీకి చెందిన ఆవు చనిపోవడం మరొక ఆవుకు తీవ్ర గాయాలు అవ్వడం జరిగింది. ఇదే ప్రాంతంలో గత 15 రోజుల క్రితం ఒక ప్రెషర్ బాంబు పేలి రాంపురం గ్రామానికి చెందిన ఒక ఆదివాసీకి చెందిన ఆవు మృతిచెందింది.

**చర్ల సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**



# ఆసరా పింఛన్ల పేరుతో.. వసూళ్లు

16 లో..



-అనర్హులకు పెన్షన్లు..అర్హులకు బెదిరింపులు
-అమాయక ప్రజల వద్ద నుంచి డబ్బులు దండుకుంటున్న వైనం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గాంధీబొమ్మసెంటర్, శివలింగాపురం, శేషగిరినగర్, చేపలమార్కెట్, ఆదర్శనగర్, సుందరయ్యనగర్ తదితర ప్రాంతాలలో ఆసరా పెన్షన్ల పేరుతో కొంతమంది మున్సిపల్ కార్యాలయ సిబ్బంది అక్రమ వసూలు చేస్తున్నట్లు సమాచారం.

# వెళ్లిరావయ్యా.. మళ్లీ రావయ్యా..

**(మొదటి పేజీ తరువాయి..)**

నిమజ్జనానికి ఖమ్మం నగరంలోని వందలాది గణనాథులు మండపాల నుండి ఉత్సాహంగా విగ్రహాలను ఖమ్మం మున్నేరుకు తరలించారు. నిమజ్జనం సందర్భంగా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టారు. నిమజ్జనం వద్ద భారీ క్రేన్‌లను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల నిఘాతో పోలీసులు పర్యవేక్షణ చేపట్టారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కలెక్టర్ అదనపు కలెక్టర్లు, పోలీస్ కమిషనర్ గణేష్ నిమజ్జనోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మంత్రి పువ్వాడ స్వయంగా గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఒకవైపు జోరు వాన కురుస్తుండగా భక్తులు రెట్టింపైన ఉత్సాహంతో డాన్సులు, ఆటలు పాటలతో డప్పు చప్పుళ్ల నడుమ బాణాసంచా పేలుళ్ల నడుమ గణనాథులను నిమజ్జనానికి తరలించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో కన్నుల పండుగగా నిమజ్జనం పూర్తి చేశారు.

**--సర్వమత సమ్మేళనానికి ప్రతీక ఖమ్మంః మంత్రి పువ్వాడ**

ఖమ్మం జిల్లా యావత్ సర్వమత సమ్మేళనానికి ప్రతీకగా నిలుస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. గణేష్ నవరాత్రోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం మధ్యాహ్నం ఖమ్మం నగరం బ్రాహ్మణబజార్‌లోని శివాలయం వద్ద ఏఎంసీ ఛైర్మన్ డౌలే లక్ష్మీప్రసన్న, సాయికిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ మట్టి గణనాథుడి వద్ద మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్, ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, సుడా





ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జెండా ఊపి నిమజ్జనం కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ భక్తుల పూజలు అందుకున్న గణనాథుడి శోభాయాత్ర కన్నుల పండుగగా ఉందన్నారు. ఇక్కడ జరుగుతున్న పండుగలు అన్నింటిలో సర్వమతాల భాగస్వామ్యం ఉండటం ప్రత్యేకం అన్నారు.



# మల్టీ లేయర్ ప్లాంటేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలి

**-టెలీకాన్ఫరెన్స్ ద్వారా**

**అధికారులను ఆదేశించిన కలెక్టర్**

**కాటారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని రూపిరెడ్డిపల్లి నుండి కాళేశ్వరం వరకు జాతీయ రహదారి ఇరువైపులా చేపట్టిన మల్టీలేయర్ ప్లాంటేషన్ మరియు ఆర్అండ్‌బి రోడ్డుకు ఇరువైపులా నాటిన మల్టీలేయర్ ప్లాంటేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అదేవిధంగా నాటిన ప్రతి మొక్క బ్రతికే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించినట్లు కాటారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. లేనియెడల పంచాయతీ రాజ్ చట్టం 2018ననుసరించి సంబంధిత పంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే అట్టి ఖర్చు కూడా వేతనాల నుండి రికవరీ చేయడం జరుగుతుందని తెలిపారు.

కావున మండల పరిధిలోని మేడిపలల్లి నుండి నస్తూర్‌పల్లి చివరి వరకు 14కిలోమీటర్లు, కాటారం నుండి గంగారం ఎక్స్‌రోడ్ వరకు, చింతకాని ఎక్స్‌రోడ్డు నుండి చింతకాని చివరి వరకు, కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ప్రతాపగిరి వరకు ఖాళీ లేకుండా మొక్కలు నాటి వాటికి సపోర్టు కర్రలు ట్రీ గార్డ్స్ అమర్చి చుట్టూ కలుపు మొక్కలను తొలగించి సాసర్‌లాగా చేయించాలని, ప్రతి వారం నీల్లు పట్టించి వంద శాతం మొక్కలు బతికేలా వాచర్‌లను నియమించాలని, ఫీల్డ్‌అసిస్టెంట్లు ఇదే అంశంపై ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు మరియు టెక్నికల్ అసిస్టెంట్లు ప్రతి రోజు ఉదయం సాయంత్రం పరిశీలించి మొక్కలు చనిపోయినా లేక పశువులు మేసినా వెంటనే వాటి స్థానంలో వేరే మొక్కలు నాటాలని సూచించినట్లు తెలిపారు.

అలాగే అన్ని గ్రామాలలోని నర్సరీలలో మిగిలి ఉన్న మొక్కల షిఫ్టింగ్ గ్రేడింగ్ చేపించి ఈసంవత్సరం మళ్లీ నర్సరీ ఏర్పాటు చేయడం కోసం సిద్ధంగా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. అలాగే ఏపిఓ, ఎంపిఓలు ఎప్పటికప్పుడూ పర్యవేక్షణ చేయాలని కోరారు. ఒకవేళ పశువులు మేసినా ఎవరైనా మొక్కలు తొలగించినా రూ.1000 జరిమానా విధించాలని తెలిపారు. ఇంకా ఏమైనా ఇబ్బంది కలిగిస్తే వారిపై పోలీసు స్టేషన్‌లో కేసులు పెట్టాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా కలెక్టర్ ఆదేశాలు పాటించకపోతే వారిపై తదుపరి చర్యల కొరకు పంపిస్తామని తెలిపారు.

## చాకలి ఐలమ్మ వీరత్వాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

**-కాటారంలో ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుకలు**

**కాటారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

చాకలి ఐలమ్మ వీరత్వాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని రజక సంఘ నాయకులు కొనియాడారు. శనివారం కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలలో చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఐలమ్మ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడువాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు పెనుగొండ రాజయ్య, ఉపాధ్యక్షుడు నడిగోల లింగయ్య, ప్రధాన కార్యదర్శి మసాపురి ఐలయ్య, యూత్ అధ్యక్షుడు పైడాకుల మహేందర్, గుడికందుల శంకర్, కల్లగుంట్ల సురేష్, కనుకుల పవన్, శ్రీరాముల రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## గోబెల్స్ ప్రచారాన్ని తిప్పికొట్టాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఒక్కరికి తెలుసని, ఏ మంత్రి, ఏ ఎమ్మెల్యే చేయలేని అభివృద్ధి తన హయాంలోనే జరిగిందన్నారు. కుక్కల గుట్ట, కోతులగుట్టలతో లింక్ పెడుతున్నారని తాను ఈ స్థాయికి వచ్చానని మట్టితో తనకు పనేంటని ప్రశ్నించారు. మట్టి అవసరం ఉన్న వాళ్లు ప్రభుత్వ అనుమతితో తీసుకోవచ్చని అనధికారికంగా మట్టి వ్యాపారం చేస్తే అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు.

## పేలిన ప్రెషర్ బాంబ్

**(మొదటి పేజీ తరువాయి..)**

నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులైన ఆజాద్, మధు, అరుణ, రాజేష్, బాలు, సందీప్, దీపక్, ఇతర మావోయిస్టు దళ సభ్యులు తమ ఉనికి, ప్రజాదరణ కోల్పోవడంతో విచక్షణ కోల్పోయి తమ ఉనికిని చాటుకోవడం కోసం అడవుల్లో ఎక్కడపడితే అక్కడ ప్రెషర్ బాంబులు పెట్టి ఆదివాసీ ప్రజలు, వారి పశుసంపదకు తీవ్రంగా నష్టం కలుగజేస్తున్నారు. ఆదివాసీల హక్కుల కోసం వారి మనుగడ కోసం పోరాడుతున్నామనే నిషేదిత మావోస్టు పార్టీ నాయకులు విచక్షణ కోల్పోయి అడవుల్లో పెట్టిన ప్రెషర్ బాంబుల వల్ల ఆదివాసీల ప్రాణాలకు, వారి సంపదకు తీవ్రంగా నష్ట జరుగుతున్న విషయం తెలియదా? ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే ఆదివాసీ సంఘాలు, జంతు పరిరక్షణ కమిటీ నాయకులు ఆదివాసీలకు తీవ్రంగా నష్టం కలిగిస్తున్న ఇటువంటి అవాంఛనీయ సంఘటనలను ఖండించాలని సి.ఐ బి.అశోక్‌కోరారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**మల్హర్‌రావు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి వేడుకలను శనివారం మండలకేంద్రంలోని తాడిచర్లలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సమీపంలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాలి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఎన్నో ఉద్యమాలు చేసి బడుగు బలహీన వర్గాలకు పది లక్షల ఎకరాల భూమిని పంచిన గొప్ప చరిత్ర ఐలమ్మదని కొనియాడారు. ఎన్నో ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న ఐలమ్మ వీరత్వాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడువాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, ఉపసర్పంచ్ చంద్రయ్య, రజక సంఘం మండల అధ్యక్షుడు పావిరాల ఓదేలు, ప్రధాన కార్యదర్శి పైడాకుల సమ్మయ్య, గౌరవ అధ్యక్షుఉల పోచమల్లయ్య, ఉపాధ్యక్షులు కే.రాకేష్, పైడాకుల లక్ష్మయ్య, కిరణ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ రమేష్‌ను కలిసిన నాయకులు

**చిట్యాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

ఇటీవల నూతనంగా జిల్లా గ్రంధాలయ ఛైర్మన్‌గా ఎన్నికైన బుర్ర రమేష్‌ను చిట్యాల మండలం యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా గ్రంధాలయ ఛైర్మన్‌ని కలిసిన వారిలో నాయకులు పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుఆమర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు రాజ్ మహమ్మద్, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శులు మెరుగు సంపత్, యేరుకొండ రాజేందర్, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, టౌన్ యూత్ అధ్యక్షుడు మాసు రమేష్, టౌన్ యూత్ ప్రధాన కార్యదర్శి మొలుగూరి రాకేష్, నాయకులు కటుకూరి నరేందర్, జన్నె యుగేంధర్, ఆరేపల్లి నర్సింహ రాములు, తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, మర్రి నరేష్, యేరుకొండ ఐలయ్య, నందయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొర్లవీడులో చాకలి ఐలమ్మ వర్ధంతి

**భూపాలపల్లి, సెప్టెంబర్10, ప్రభాతవార్త**

చాకలి ఐలమ్మ 37వ వర్ధంతిని పురస్కరించుకొని భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో రజక సంఘం ఆద్వర్యంలో నిర్వహించారు. రజక సంఘం ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శనివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పైల్ల రాజయ్య, రాపాల సంతోష్, గణేష్, ఉప్పుల భద్రయ్య, శ్రీకాంత్, రవి, రాజకొమురయ్య, లక్ష్మయ్య, స్వామి, రాపాల రాజయ్య పాల్గొన్నారు.

# నో డీజే... అంతా బ్యాండ్...

**- ప్రశాంతంగా ముగిసిన గణేష్ నవరాత్రులు**

*చంద్రుగొండ - ప్రభాతవార్త:*

చంద్రుగొండ మండలంలోని అన్ని గ్రామాల్లో గణేషన నవరాత్రులు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని అధికారుల లెక్కల ప్రకారం 58 వినాయక విగ్రహాలు ఏరాప్రటు చేసినట్లు సమాచారం. ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందుగానే వాట్సాప్, పత్రికల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా అధికారులు సూచించారు. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా పోలీస్ అనుమతులు తీసుకోవాలని తెలిపారు. అలాగే డీజే, తూర మైకులు కూడా పెట్టకుండా కేవలం చిన్నచిన్న రెండు సౌండ్ బాక్సులు తప్ప అనుమతులుల ఏవంటూ ప్రజలకు సమాచారం అందించారు. ఎస్పీ ఆదేశాలు తూచా తప్పకుండా గ్రామాల్లోనే వినాయక విగ్రహాల వద్ద ఘర్షణలు జరగకుండా డీజేకు అనుమతులు ఇవ్వకుండా డీఎస్పీ, సీఐ, ఎస్సైలతో డీఎస్పీ సమావేశం నిర్వహించి ఎస్సైలు వారి వారి మంటపాల్లో గణేష్ నవరాత్రుల సమయంలో పకడ్బందీగా చర్యలు తీసుకునే విధంగా ఎస్సైలకు డీఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. అందులోనే భాగంగా చంద్రుగొండ మండలం ఉమ్మడి జిల్లాలోని సమస్యాత్మక మండలంగా నమోదైంది. అలాంటి మండలంలో మహిళా ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై విజయలక్ష్మి తనదైన శైలిలో మండలంలోని సమస్యాత్మకమైన గ్రామాలను గుర్తించి అవగాహన కల్పించి మండలాన్ని పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకొని గణేష్ నవరాత్రులు అన్ని



రోజులు మండలంలోని ప్రతీ గ్రామంలో ఏర్పాపు చేసిన గణేష్ విగ్రహాలను దర్శించుకుంటూ కమిటీ వారికి ముందుగానే హెచ్చరిస్తూ ఎట్టి పరిస్థితుల్లోనూ నిమజ్జనం రోజున డీజేలు పెట్టకుండా అందరూ బ్యాండ్ మేళాలతోనే విగ్రహాలను ఊరేగింపు నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఎక్కడ డీజే ఏర్పాటు చేసుకోకుండా కేవలం బ్యాండ్ మేళాలతోనే గణేష్ నవరాత్రులు ముగించు కున్నారు.,

**- చేతినిండా పని దొరికింది: బ్యాండ్మేళం మేస్త్రీ జుంజునూరు శేషగిరి**

గత రెండు సంవత్సరాల క్రితం మండలాల్లోనే గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో నిమజ్జనం కార్యక్రమంలో డీజేలు వాడటం వల్ల మ బ్యాండ్ మేళం వారిని పట్టించుకోలేదు. అలాంటిది ఈ ఏడాది ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు డీజేలకు పర్మిషన్ లేకుండా కేవలం బ్యాండ్ మేళాలతోనే విగ్రహాలు నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని అనడంతో గత ఐదు రోజుల నుంచి చేతినిండా పనిదొరికింది.

**- మండల ప్రజలందరూ సహకరించారు :ఎస్సై విజయలక్ష్మి**

మండలంలోని ప్రజలందరూ సహకరించినందున అధికారుల ఆదేశాలను సాధించగలిగామని తెలిపారు. ఈ విజయానికి కారణం మండల ప్రజల అందరి సహకారంతోనే



ఈ విజయం సాధించానని ఎస్సై విజయలక్ష్మి సంతోషం వ్యక్తం చేశారు. అలానే నాపై అధికారులు సీఐ డీఎస్పీ సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ ఉంటూ



వారి అనుభవాలతో చెప్పిన విధంగానే డ్యూటీ చేసినందున గణేష్ నవరాత్రుల్లో ఎలాంటి అల్లర్లు ఘర్షణలు జరగకుండా విజయకుండా చేసినానని ఎస్సై విజయలక్ష్మి తెలిపారు.

**- శభాష్ అంటూ ఎస్సైని అభినందించిన డీఎస్పీ**



గణేష్ నవరాత్రుల్లో మండలంలో ఎలాంటి అల్లర్లు గొడవలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేషన నవరాత్రులు పూర్తి చేసి మొదటి విజయం సాధజంచావు విజయలక్ష్మి అంటూ డీఎస్పీ వెంకటేశ్వరబాబు ఎస్సైని అభినందించారు. చంద్రుగొండ మండలం అంటేనే జిల్లాలోని పేరుగాంచిన మండలం అలాంటి మండలంలో మహిళా ఎస్సైగా విధులు నిర్వహించిన ఐదు నెలల గడవకముందే మండలాన్ని అంతా నీ ఆధీనంలోకి తీసుకొని ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు పూర్తి చేశావంటూ డీఎస్పీ ఎస్సైని అభినందించారు.

# మత సామరస్యానికి అతీయుతంగా గణేష్ నిమజ్జన వేడుకలు

## నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర

*సత్తుపల్లి, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణంలో గణేష్ నవరాత్రులలో భాగంగా తొమ్మిది రోజుల పాటు అంగరంగ



వైభవంగా పూజలందుకున్న గణనాథుల నిమజ్జన శోభాయాత్రలో కుల మతాలకు అతీయుతంగా ముస్లీం సోదర, సోదరీమణులు పాల్గొనడం విశేషం. ఈ నిమజ్జన కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శోభా యాత్రకు ఏర్పాటు సిద్ధం చేసిన వాహనానికి ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయ



కొట్టి ప్రారంభించారు. గణేష్ నిమజ్జన శోయా యాత్ర మేళ తాళాలతో, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, డప్పు చప్పుళ్లతో, విచిత్ర వేషదారుణలు, భక్త జనులసందోహం మధ్య ఈ శోభా యాత్ర మరింత కొత్తరంగులు పులుముకుంది. హిందూ, ముస్లీంలు కలిసి గణనాథులను బేతుపల్లి చెరువు వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన కార్యక్రమాని సిద్ధం చేయడం జరిగింది. ఈ నిమజ్జన కార్యక్రమాలను ఏసీపీ ఎన్. వెంకటేష్, సీఐ కరుణాకర్ల ఆధ్వర్యంలో సిబ్బందితో బారీ బందోబస్తే ఏర్పాటు చేయగా, సత్తుపల్లి పట్టణంలోని జలగం నగర్, వెంగళరావునగర్, ఎన్టీఆర్నగర్, తదితర వీధులలో ఏర్పాటు చేసిన పలు మండపాలలోని గణనాథులు ఊరేగింపుగా బయలుదేరి అధికారులు ఏర్పాటు చేసిన క్రెయిన్ల సహాయంతో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. రామాలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సక కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్, గౌవర అధ్యక్షులు కొత్తూరు ఉమా మహేశ్వరరావు, సత్తుపల్లి గ్రేటర్, వాసవి క్లబ్ అధ్యక్షులు అత్తులూరి పురుషోత్తమ రావు , కమిటీ బాధ్యులు పొలిశెట్టి శికుమార్, గుండు మహేశ్వరావు, పలు మండపాలల్లోని ఉత్సవ కమిటీ బాధ్యుల ఈ ఊరేగింపు బాధ్యులు పాల్గొన్నారు. ప్రసన్న గణపతి (మనగుడి)వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తూరు ప్రభాకర్ రావు, ఉత్సవ కమిటీ బాధ్యులు కూసంపూడి శ్రీనివాసరావు (శిరి జ్యుయలరీ), ఉత్సక కమిటీ ఆర్గనైజర్ పసుపులేటి నాగేశ్వరరావు, తహసీల్దార్ శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆయా వార్డులలోని కౌన్సిలర్లు, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కె. రఫీ, అంకం రాజు తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు పాటను కైవసం చేసుకున్న శ్రీను యాదవ్

*కామేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గొల్లబజార్లో శ్రీ కృష్ణదేవదాయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం పాటలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీనుయాదవ్ లడ్డును కైసవం చేసుకున్నారు. శ్రీ కృష్ణ దేవదాయ కమిటీ 14 సంవత్సరాలు నుండి జక్కుల ప్రకాష్ ఆధ్వర్యంలో వీరబాబు, వెంకటేష్, భువనేశ్వర్, సాయికృష్ణ, విష్ణు, గణేష్, విష్ణువర్ధన్, రాకేష్, నందు, మోహన్ సాయి, అబ్దుల్ రహీం కమిటీ సభ్యులకు అండగా ఉంటూ గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అదే విధంగా రాసాల సోదరులు, కుటుంబ సభ్యులు కూడా లడ్డును కైవసం చేసుకున్నారు. వారిని ఉత్సవ కమిటి సభ్యులు, భక్తులు, గ్రామస్తులు



అభినందించారు. వారి పట్టుదలను కొనియాడారు.

# నేరాలు-దారుణాలు

## టీఆర్ఎస్ నాయకులు నారాయణ మృతి

*కల్లూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*



కల్లూరు మేజర్ పంచాయితీ పరిధిలోని రామానగర్కు చెందిన టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంచాల నారాయణ (78) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తెల్లవారుజామున మృతిచెందారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వార్డు సభ్యులు కుంచాల వరలక్ష్మి, కుమారుడు దుర్గారావుతో చరవాణిలో మాట్లాడి ఓదార్చారు. , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ఎంపీపీ బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్కుమార్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, కల్లూరు సర్పంచ్ లక్కినేని నీరజా రఘు, రై.స.స. ప్రతినిధులు లక్కినేని రఘు, వైస్ సర్పంచ్ రాచమళ్ళ జానకి కుమారి, ఎఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వం రావు, డీసీసీబీ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, జడ్పీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, షేక్ కమ్లి, మండల టీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, టీఆర్ఎస్ నాయకులు, తదితరులున్నారు.

## క్వారీ చెరువులో మృతదేహం లభ్యం

*అశ్వాపురం, సెప్టెంబర్10, ప్రభాతవార్త.*



మండలపరిధిలోని కళ్యాణపురం బర్లగడ్డ క్వారీ చెరువులో శనివారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు సీఐ సీహెచ్ శ్రీనివాస్ తెలిపారు. సుమారు 25సంవత్సరాలు వుండే మృతదేహాన్ని ఫ్రీజర్లో భద్రపరిచినట్లు, ఎవరైనా గుర్తిస్తే తమను సంప్రదించాలని తెలిపారు.

## 232 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం

*తల్లాడ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*



సివిల్ స్లయియ్ అధికారులు ఆకస్మికంగా నిర్వహించిన తనిఖీలో 232 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. శనివారం మండలంలోని అంబేద్కర్ గ్రామం వద్ద లారీని తనిఖీ చేయగా అందులో ప్రజా పంపిణీకి చెందిన బియ్యం ఉన్నట్లు గుర్తుంచారు. లారీన డ్రైవర్ కట్టా శ్రీనివాసరెడ్డిని అదుపులోకి తీసుకొని విచారించగా కర్నాటక రాష్ట్రంలోని రాయచూరు నుంచి వీటిని కాకినాడకు తరలిస్తున్నట్లు తెలింది. ఈ బియ్యాన్ని సివిల్ స్లయివ్ గోడౌన్ పాయింట్కు తరలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ స్లయియ్ డి.టి అబ్దుల్నిసార్, కిరణ్కుమార్, ఆలస్య మధు పాల్గొన్నారు.

## తెలంగాణ విలీన జాతీయ సమైక్యత వారోత్సవాలు ఆవిష్కరణ

*బోనకల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*

ఈ నెల 16,17,18వ తేదీలలో నిర్వహించు తెలంగాణ విలీన జాతీయ సమైక్యత వారోత్సవాలను పురస్కరించకొని బోనకల్ మండలంలోని అన్ని పార్టీల మండల అద్యక్షులతో ఈ నెల 12న ఉదయం 10:30 గంటలకు బోనకల్ రైతు వేదికలో "అఖిలపక్ష సన్నాహక సమావేశం" ఏర్పాటు చేయనైనది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరు ఈ సమావేశంనకు తప్పక హాజరు కాల్సిందిగా కోరుచూ, తమ తమ పత్రికలలో ప్రచురించి కవరేజ్ చేయాలని కోరుచున్నారు.

## ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

***కామేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*** చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ పిలుపు నిచ్చారు. కామేపల్లి సీపీఎం పార్టీ కార్యాలయంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పోరాట పటిమను దుగ్గి కృష్ణ కొనియాడారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్పూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన నిప్పు కణిక ఐలమ్మ అన్నారు. ఈ వర్ధంతి వేడుకల్లో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




## వృద్ధాశ్రమానికి ఆర్థిక సాయం



*భద్రాచలం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*
భద్రాచలం పట్టణంలోని మానవసేవ అనాధ వృద్ధాశ్రమానికి భద్రాచలం జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ దీప ఆర్థిక సాయం చేశారు. వృద్ధుల పట్ల, తల్లిదండ్రులను అనాథలుగా వదిలి వారిని పట్టించుకోని వారిని కఠినమైన చర్యలు తీసుకోవాడం జరుగుతుందని, వారి బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జడ్జి జడ్జి ఆర్.డానిరూత్, భద్రాచలం ఎస్సై మధుప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ఈ నెల 26 నుంచి శ్రీలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక అలంకార సేవలు

*భద్రాచలం కల్చరల్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*
దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఈ నెల 26వ తేదీ నుంచి వచ్చేనెల 5వ తేదీ వరకు శ్రీలక్ష్మీఅమ్మవారికి ప్రత్యేక అలంకార సేవలు జరుగుతాయని, అలంకార విశిష్టతను, అలంకార ఫోటోలు సీడీలు జతపర్చడం జరుగుతుందని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో శివాజీ తెలిపారు. 26న ఆదిలక్ష్మీ, 27న సంతానలక్ష్మీ, 28న గజలక్ష్మీ, 29న ధనలక్ష్మీ, 30న ధాన్యలక్ష్మీ, 1వ తేదీన విజయలక్ష్మీ, 2వ తేదీన ఐశ్వర్యలక్ష్మీ, 3వ తేదీన వీరలక్ష్మీ, 3వ తేదీన మహాలక్ష్మీ, 5వ తేదీన నిజరూపలక్ష్మీగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించనున్నట్లు చెప్పారు.

## ప్రయాణీకులు ఆర్టీసీలో ప్రయాణించి సంస్థను ఆదుకోవాలి

**- డిపో మేనేజర్ రామారావు**

*దుమ్ముగూడెం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*
ప్రయాణీకులు తమ గమ్యస్థానాలకు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించి సంస్థను ఆదుకోవాలని భద్రాచలం డిపో మేనేజర్ రామారావు ప్రయాణీకులకు విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో స్థానిక సర్పంచ్ సరియం రాజమ్మ అధ్యక్షతన భద్రాచలం డిపో మేనేజర్ ఆధ్వర్యంలో ప్రజల వద్దకు ఆర్టీసీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం అని అన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీనిలాభాల్లోకి తసీఉకురావాలంఏట ప్రయాణీకుల సహకారం ఎంతో అవసరమని అన్నారు. చర్ల నుంచి హైదరాబాద్‌కు లగ్జరీ సర్వీసును నడపాలని లక్ష్మీనగరం గ్రామంలో బస్టాండ్ వద్ద ప్రతీ ఒస్సు రెండు నిమిషాలు ఆగేలా చూడాలని ఆర్లగూడెం బస్‌సర్వీస్‌ను పునరుద్దరించాలని, గిరిజన గ్రామాలకు బస్సులు నడపాలని డిపో మేనేజర్‌ను పలువురు కోరారు. ఈ మేరకు డీఎం వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య, ఎంపీటీసీలు మద్ది వనజ, మడకం రామారావు, టీఆర్ఎస్ నాయకులు కణితి రాముడు, తోట రమేష్, సీతారామారావు, ఉప సర్పంచ్ గుడ్ల రాంమోహన్‌రెడ్డి, స్థాఇనకులు కర్రి శివకుమార్, నటరాజస్వామిలు పాల్గొన్నారు.



# విప్ రేగా చొరవతో తాలిపేరు కాలువ పూడికతీత పనులు ప్రారంభం

*దుమ్ముగూడెం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*
దుమ్ముగూడెం మండలంలోని తాలిపేరు ఎడమ ప్రధాన కాలువ ద్వారా వచ్చే సాగునీరు చివర ఆయకట్టు భూములకు అందట్లేదని భద్రాచలం టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ తెల్లం వెంకటరావు, దుమ్ముగూడెం టీఆర్ఎస్ అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తిలు ప్రభుత్వ విప్ రేగాకాంతారావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయనర స్పందించి సంబంధిత అధికారులను సంప్రదించి ఆర్‌డీ ఫోర్ కాలువ కింద ఉన్న చివర భూములకు నీరు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆర్‌డీ ఫోర్ కాలువ



కింద ఉన్న కొత్త మారేడుబాక, పాత మారేడుబాక, వైట్నాగారం, నిమ్మలగూడెం, సింగారం తదితర గ్రామాలకు వెళ్లే కాలువ పూడికతీత పనులు శనివారం తాలిపేరు అధికారులు ప్రారంభించారు. సుమారు 1500 ఎకరాల ఆయకట్టుకు నీరు అందనుంది. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బొల్లి వెంకట్రావ్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## మైనార్టీల సమస్యలను శాసనసభలో చర్చించండి

**- మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా**

*భద్రాచలం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*




రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లాలో నెలకొని ఉన్న మైనార్టీ సమస్యలను సోమవారం నుంచి జరిగే శాసనసభ సమావేశాల్లో చర్చించాలని మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా శనివారం నాడు భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే పొదెం వీరయ్యను కోరారు. రాష్ట్రంలో 204 మైనార్టీ గురుకుల కాలేజీలు ఉన్నప్పటికీ మైనార్టీలకు ఒక్క డిగ్రీ గురుకుల కాలేజీ కూడా లేదని కావున వెంటనే ప్రతీ జిల్లాలో బాలబాలికల కోసం వేరువేరుగా మైనార్టీల గురుకుల డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలని, మైనార్టీ రుణాల కోసం ధరఖాస్తు రాష్ట్ర మైనార్టీ మంత్రి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ప్రకటన జారీ చేసి 2 నెలలు గడుస్తున్నా నేటి వరకు ఆన్‌లైన్ ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షఫీ, జాకీర్, సర్వర్ మియా, ఇక్బాల్ ఖాన్, ఖాజా మస్తాన్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరవనిత చిత్యాల ఐలమ్మ

*భద్రాచలం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*




భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరలనెదురొడ్డి గెలిచిన వీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ అని, ఆమె పోరాట స్ఫూర్తితో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు, భద్రాచలం నియోజకవవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. పార్టీ పట్ణ కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 37వ వర్ధంతి సభ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంబీ నర్సారెడ్డి, గడ్డం స్వామి, రేణుక, సున్నం గంగా, వెంకటరామారావు, సంతోష్కఉమార్, లీలావతి, జ్యోతి, నాగరాజు, జీవనజ్యోతి, కుంజా శ్రీను, లక్ష్మీకాంత్, భూపేంద్ర, మాధవరావు, కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్ధ ప్రజాసేవకుడు భూపతిరావు

*భద్రాచలం క్రైం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*



నిస్వార్ధ ప్రజా సేవకుడు భూపతిరావు అని, భద్రాచలం పూర్వపు నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతంలో భూపతిరావు పాత్ర గణనీయమైందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. ఇటీవల మరణించిన సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే భీమపాక భూపతిరావు స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నిస్వార్ధ ప్రజా సేవకుడు భూపతిరావు అని భద్రాచలం నియోజకవర్గంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో భూపతిరావు పాత్ర గణనీయమైందని అన్నారు. భూపతిరావు లేని లోటు ప్రజా ఉద్యమాలకు పేద ప్రజలకు లోటు అని అన్నారు. కల్లూరి వెంకటేశ్వరరావు, రావులపల్లి రవికుమార్, ఆకోజు సునీల్ కుమార్, తమ్మళ్ల వెంకటేశ్వరరావు, బల్లా సాయికుమార్, నర్సింహులు, భాస్కర్‌రావు, ఏపూరి వెంకటేశ్వరరావు, కల్లూరి శ్రీరాములు, సత్యానంద్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమితికి ఎన్నికైన నాయకులకు సన్మానం

*భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*



ఇటీవల శంఆబాదఖలె నిసిప సీపీఐ తెలంగాణ రాష్ట్ర మూడో మహాసభలో భద్రాచలం నియోజక వర్గానికి చెందిన సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్‌కు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, ఆదివాసీ గిరిజన నాయకుడు కల్లూరి వెంకటేశ్వరరావుకు రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా సీపీఐ భద్రాచలం పట్టణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఇవురికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్, నాయకులు తమ్మళ్ల వెంకటేశ్వరరావు, విశ్వనాథ్, బల్ల సాయికుమార్, నరసింహులు, మీసాల భాస్కర్‌రావు, త్రిమూర్లు శ్రీరాములు, ముప్వా రామలక్ష్మీ, వెంకటేశ్వరరావు, నాగరాజు, శివప్రసాద్ లక్ష్మణ్, మనస్సే, కృష్ణయ్య, కొలిపాక శివ, మారెడ్డి గణేష్‌లు పాల్గొన్నారు.

## అక్షర చిట్‌ఫండ్స్ ఆధ్వర్యంలో అన్నదానం

*భద్రాచలం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*




భద్రాచలం పట్టణంలోని బ్రిడ్జిలోని అక్షర చిట్‌ఫండ్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రీజినల్ మేనేజర్ పితాని మనషే పాల్గొని ప్రారంభించారు. ప్రతీ సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా తమ బ్రాంచ్ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెఆప్పరు. కృష్ణయ్య, బ్రాంచ్ మేనేజర్ కరీం సాగర్‌బాబు, రాజేందర్, ఇందారపు లక్ష్మణ్‌కుమార్, మేటికోటి సత్యనారాయణ, కడాలి నాగరాజు, దొడ్డా రమేష్, సంతోష్, దాసిరెడ్డి సురేష్, తిరుపతి, రవి, సాయి, రాజా, గణేష్, నవీన్, అనీల్, రాజు, అరవింద్, రాజీవ్, విజయ్, శోభన్, సంతోష్, లీగల్, నూతనలపాటి, సురేష్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ



**మధిర, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**
పేద ఇంటి ఆడబిడ్డలకు వివాహానికి అవసరమైన ఆర్థిక చేయూతను అందించి ఆ కుటుంబంలో వెలుగులు నింపడమే లక్ష్యంగా కళ్యాణలక్ష్మీ పథకాన్ని సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల తహాశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహాశీల్దార్ రాంబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. అనంతరం మండలంలో మంజూరైన 79మంది లబ్దిదారులకు రూ. 79.08 లక్షల చెక్కులను కమల్‌రాజ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా నిర్మించే కార్యదీక్షలో భాగంగా పేద వర్గాల ప్రజలకు అండగా నిలిచేందుకు ఆడబిడ్డలకు అన్నగా, మేనమామగా వివాహ సమయంలో ఆర్థిక చేయూత అందించడం లక్ష్యంగా కేసీఆర్ షాదిముబారక్, కళ్యాణలక్ష్మీ పథకాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందేవని, ప్రస్తుత వార్గలకు అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు పంపిణీ చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పాలన అందిసునతన్న ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా స్పూర్తిదాయకంగా నిలుస్తున్నాయని లింగాల పేర్కొన్నారు. ఇటువంటి కార్యదీక్ష పరుడు పేదల పాలిటీ పెన్నిది సీఎం కేసీఆర్‌కు ప్రజలందరూ అవసరమైన సమయంలో మద్దతుగా నిలిచి బంగారు తెలంగాణ నిర్మాణ లక్ష్యం చేరువకు కేసీఆర్‌కు అండగా ఉండాలని లింగాల కమల్‌రాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, ఎంపీపీ మొండెం లలిత, వెంకన్న, మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, జయకర్, సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్‌లతో పాటు తెరాస మండల పట్టణ పార్టీ బాద్యులు వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**- ఆసరా పెన్షన్లు పంపిణీ....**

మున్సిపాలిటీ పరిధిలో 8,19,18వ వార్డులలో ఆసరా పెన్షన్లను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు, దీరావత్ మాధవి, అరిగే రజిని

# సమైక్యత వజ్రోత్సవాలను విజయవంతం చేయాలి



**మధిర, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రాంతానికి స్వాతంత్ర్యం లభించిన రోజును పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సమైక్యత వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు శనివారం కోరారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఉన్న రైతు వేదిక రంగంలో నిర్వహించిన అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ప్రాంతం నైజం పాలన నుండి స్వాతంత్ర్య ప్రతిపత్తిని పొంది భారతదేశంలో అంతర్భాగంగా ఏర్పడి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సమైక్యత వజ్రోతనసవాలను నిర్వహిస్తున్నదన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 16,17,18వ తేదీలలో తొలిరోజు 16న ఉదయం 11గంటలకు 15వేల మందితో మధిరలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 17న ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయటం జరుగుతుందన్నారు. 18న స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాద్యత వహించాలని ఆయన ఈ సందర్భంగా అధికారులను, ప్రజా ప్రతినిధ/లను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎంవి రవీంద్రనాథ్, వైరా ఏసీపీ రెహామాన్,మధిర సీఐ మురళి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, తహాశీల్దార్ రాంబాబు, కమిషనర్ అంబటి రమాదేవి, ఎంపీడీవో విజయ భాస్కర్‌రెడ్డి, నియోజకవర్గ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# సిరిపురం శ్రీ నరేంద్రస్వామి దేవాలయం నూతన కమిటీ ప్రమాణం



**మధిర, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ నరేంద్రస్వామి దేవాలయ నూతన పాలకమండలి శనివారం ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎండోమెంట్ అధికారి సమత పాలకమండలిచ్చే ప్రమాణ స్వీకారం చేయించారు. దేవాలయ చైర్మన్‌గా నల్లమల్ల సూర్యప్రకాష్‌రావు ప్రమాణ స్వీకారం చేశారు. అదే విధంగా ధర్మకర్తలుగా కేశవులు, దారెల్లి శ్రీను, గుగులోత్ సప్లి, శీలం కృష్ణారెడ్డిలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో రమణ, ఆలయ పూజారి రామకృష్ణశర్మ, రైతుబంధు కన్వీనర్ చావా వేణుబాబు, సర్పంచ్ పెద్ద బుచ్చయ్య, కోన నరేందర్‌రెడ్డి, నంబూరు శ్రీనివాసరావు, గుర్రాల సైదురెడ్డి, వేమిరెడ్డి, శ్రీనివాస్‌రెడినడ, దుంప సత్యనారాయణరెడ్డి, సాదినేని వెంకటేశ్వరరావు, నంద్రు విజయరావు, పాడిబండ్ల సత్యంబాబు, నంబూరి జనార్దన్‌రావు,గంగవరపు సత్యనారాయణ, గ్రామ పెద్దలు, టీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతయ్య ఆశయ సాధన కోసం పనిచేయాలి



**బోనకల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన తెల్లబోయిన తిరుపతయ్య కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నమ్మిన వ్యక్తి అని పార్టీ కోసం నిరంతరం కృషి చేశారని, . తిరుపతయ్య ఆశయాలను కొనసాగించాలని అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క శనివారం కోరారు. చొప్పకట్లగ్రామంలో ఏర్పాటు చేసిన తిరుపతయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. కొంతమంది జీవించి చనిపోగానే ప్రజలు వెంటనే మర్చిపోతారని, మరికొందరు మృతి చెందినా జీవితాంతం ప్రజా హృదయాలలో నిలిచిపోతారని, అటువంటి వ్యకినత తిరుపతయ్య అని కొనియాడారు. అ లాంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ శ్రేణులు కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పార్టీలో ఎన్నో కష్టాలు, నష్టాలు, ఇబ్బందులను తట్టుకొని తన జీవితాంతం పార్టీలోనే ఉండి ప్రాణాలు వదిలారని అన్నారు. గ్రామానికి ఎప్పుడు వచ్చినా ఆప్యాయంగా పలకరిసూనత ఉండేవారని, తిరుపతయ్య పేరు చిరకాలం మిగిలి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాయల నాగేశ్వరరావు, మాళోత్ రాందాస్ నాయక్, గాలి దుర్గారావు, పైడిపల్లి కిషోర్‌కుమార్, బంధం నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జె బాలశౌరి, ఖమ్మం కార్పొరేటర్ మరీదు వెంకటేశ్వర్లు, చొప్పకట్లపాలెం సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బారావు, చిరునోముల సర్పంచ్ ములకారపు రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు బోగ్గవరపు సోమయ్య, చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట్‌నర్సి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యడ్లవలి వీరయ్యచౌదరి, పొదిల హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పమ్మి అశోక్, బీసీ సెల్ అధ్యక్షుడు చప్పిడి వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు యడ్లపల్లి వనజా, మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు ఉమ్మినేని రమేష్, భూకానయ భద్రూనాయక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## చాకలి ఐలమ్మకు ఘన నివాళి



**మధిర, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**
తెలంగాణ తొలి తరం ఉద్యమకారిణి సాయుధ పోరాటంలో రజకారులను ఎదిరించి ముందు నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతిని సోమవారం తెరాస పార్టీ ఆద్వరనయంలో స్ధానిక పార్టీ కారానయల యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనతో పాటు నాయకులు నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ చూపిన ఉద్యమ పోరాట పటిమ నాటి నైజంను ఎదిరించడానికి ప్రజల్లో ఉద్యమ స్పూరినతని రగిలించేందుకు దోహదపడిందని, ఆమె లింగాల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 16వ వార్డులో ఆసరా పెన్షన్లు పంపిణీ

**మధిర, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**



మధిర మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో లబ్దిదారులకు ఆసరా పెన్షన్లను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ చైర్మన్ మొండితోక లత, కమీషనర్ రమాదేవి, 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచనేని నాగసులోచన, టీడీపీ రాష్ట్ర ఉపాద్యక్షులు డా॥ రామనాథం, మున్సిపల్ సిబ్బంది, ఆర్‌పీలు, పెద్దలు పాల్గొన్నారు.

## ఐలమ్మ వర్ధంతి

**మధిర, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**



తెలంగాణ ఉద్యమ పోరాట యోదురాలు చిట్యాల ఐలమ్మ వర్ధంతిని రజక సంఘం ఆద్వర్యంలో శనివారం పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిర్వహించారు. ఆ సంఘం గౌరవాద్యక్షులు రేగండ్ల వెంకట నర్సయ్య, మేడేపల్లి నాగేశ్వరరావు పలువురు ఐలమ్మ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. నాడు ఐలమ్మ చూపిన పోరాట పంధా తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచింద న్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ రజక సంఘం అద్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో నిర్వహించగా సంఘానికి చెందిన పట్టణ మండల ప్రముఖులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

**బోనకల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**
తెలంగాణ రైతాంగ సాయుధపోరాట వారోత్సవాలను ఈనెల 11 నుండి 17 వరకు నిర్వహిస్తున్నామని, ఈ వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పిలుపునిచ్చారు మండలంలోని బ్రాహ్మణపల్లిలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఉమ్మడి రాష్ట్రంలో కూడా బోనకల్ మండలానికి ఓ ప్రత్యేకమైన సానదనం ఉందన్నారు. ఈ మండలలోని ప్రతిగ్రామం తెలంగాణ సాయుధపోరాట వీరుల రక్తంతో తడిచిందని, ఏగ్రామానికి వెళ్ళిన ఎర్రని స్థూపాలు స్వాగతం పలుకుతాయని ఆన్నారు, ఈ వారోత్సవాలను ఈ నెల 11న ఆళ్ళపాడులోని బుంగ వీరయ్య స్థూపం వద్ద ప్రారంభించి, ఈ నెల 16న బ్రాహ్మణపల్లిలో సాయంత్రం 6గంటలకు బహిరంగ సభను నిర్వహించి 17న ముగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సాయుద పోరాట యోధులు పారుపల్లి రాఘవులు, పారుపల్లి నర్సింహారావు, వంగాల నర్సింహా, గుడిద కృష్ణ, ఏలూరి రమేష్, కొంగర కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు




# ఆదిదేవుడు వినాయకుడిని పూజిస్తే విఘ్నాలు తొలగుతాయి : ఎమ్మెల్యే

పాల్వంచ, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త: ఆదిదేవుడు వినాయకుడిని పూజిస్తే సర్వం విఘ్నాలు తొలగి సుఖసంతోషాలతో జీవిస్తారని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా ఎవంకటేశ్వరరావు అన్నారు. గత తొమ్మిది రోజులుగా గణపతిని భక్తిశ్రద్ధలతో పూజించి శనివారం నిమజ్జనం సందర్భంగా జరిగిన శోభాయాత్రలో వనమా పాల్గొని పూజలు చేశారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ సెంటర్‌లో తూర్పు కాపు సంఘం ఆధ్వర్యంలో దమ్మపేట సెంటర్‌లో కనగాల ఆధ్వర్యంలో, కాంట్రాక్టర్స్ కాలనీలో రెండు మంటపాల వద్ద, జ్యోతినగర్ ప్రాంతంలో జరిగిన వినాయక నిమజ్జన శోభాయాత్రలను ఆయన ప్రారంభించారు. నిమజ్జనంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అపస్కృతులు దొర్లకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, మండల అధ్యక్షుడు మల్లెల శ్రీరామమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, పెద్దమ్మగుడి డైరెక్టర్ చింతా నాగరాజు, ముత్యాల ప్రవీణ్, కందుకూరి రాము, దారా చిరంజీవి, నిర్వాహకులు పాల్గొన్నారు.



## మాస్ లీడర్‌కు శుభాకాంక్షలు

చుంచుపల్లి, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:





మాస్ నాయకుడిగా గుర్తింపు పొందిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని సాంబశివరావుకు విద్యానగర్ పంచాయతీ సర్పంచ్ బానోత్ గోవిందు, వాసిరెడ్డి మురళీలు శుభాకాంక్షలు తెలిపారు. వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ.... ఇంతింతై ఒటుడింతయై అన్న చందంగా విశాలాంధ్ర పాత్రికేయుడుగా, సీపీఐ సామాన్య కార్యకర్తంగా పనిచేయడంతో8 పాటు కొత్తగూడెం పట్టణ కారర్యదర్శిగా, కొత్తగూడెం ఎంపీపీ గాను, డివిజనల్ కార్యదర్శిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, కొత్తగూడెం ఎమ్మెల్యేగా పదవులను అలంకరించడంతో పాటు పార్టీలో అనేక పదవులను చేపట్టి ఇప్పుడు సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని నియమితులు కావడం సంతోషంగా ఉందన్నారు.

## నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న ఎడవల్లి

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:



కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణం వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు. నిమజ్జనానికి బయల్దేరిన వినాయక విగ్రహాలకు పూలమాల వేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు పాల్గొన్నారు.

## ఏరియా జీఎంను కలిసిన క్రీడాకారులు

కొత్తగూడెం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎంగా బాధ్యతలు చేపట్టిన జక్కం రమేష్‌ను స్పోర్ట్స్ కో ఆర్డినేటర్, స్పోర్ట్స్ కెప్టెన్లు పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో డీవైజీఎం సామ్యూల్ సుధాకర్ సమక్షంలో క్రీడాకారులు వినతి పత్రాలను అందజేశారు. మంచి ప్రావీణ్యం కనపర్చిన మెడల్స్ గెలుచుకోవాలని, కొత్తగూడెం ఏరియాలో ముందువరుసలో ఉండాలని, ప్రతీ ఒక్కరూ ఆటలు ఆడటం వల్ల ఆరోగ్యం చక్కగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ రాజశేఖర్, 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, రాంమూర్తి, నాగరాజు, ఎండీ సత్తార్‌పాషా, శేఖర్‌బాబు, సుద్దాల నరసింగం, మురళి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

జూలూరుపాడు, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:



సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 37వ వర్ధంతిని నిర్వహించారు. మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్ పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించారు. నిజాం నిరంకుశత్వం రాజ్యమేలుతున్న కాలంలో వెనుకబడిన వర్గాలు ప్రజలు దొరల ఇళ్లల్లో పొలాల్లో వెట్టిచాకిరి చేస్తూ ప్రజల వద్ద నుంచి పన్నులు వసూలు చేసి నిజాం దొరల ఆగడానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో సమరశీల ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి వీరభద్రం, చాంద్‌పాషా, నాగుల్‌మీరా, నిమ్మటూరి లక్ష్మయ్య, ముత్తయ్య, ఉడల శ్రీనివాస్, కొట్టె శ్రీను, పాటు రామారావు, అప్పికట్ల బాలయ్య, కల్లోజి దినేష్, పసుపులేటి పవన్, చల్లగుండ్ల సతీష్, వేమూరి కనకరాజు, అభిషేక్, మనోజ్ పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

ములకలపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:

రజక సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని కమలాపురంలో చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల పరిధిలోని నల్లమూడిలో కందకూరి భుజంగరావు ఆధ్వర్యంలో, జగన్నాథపురంలో కందుకూరి నాగయ్య ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రజకులకు ప్రభుత్వం రజకబంధు ప్రవేశపెట్టి రూ.10లక్షలు ఇవ్వాలని, రజకుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించాలని, రక్షణ చట్టం తేవాలని, మినీ వాషింగ్ మిషన్లు, ఇస్త్రీపెట్టెలు, బల్లాలు ప్రభుత్వమే ఇవ్వాలని, రజకులకు కేటాయించిన ఇనాం భూములపై భద్రత కల్పించాలని క కోరారు. ఈ కార్యక్రమాల్లో నాగేశ్వరరావు, ప్రశాంత్, శివ, సుగుణ, తిరుపతిరావు, ప్రసాద్, నాగయ్య, వెంకట్, రామక్రిష్ణ, వెంకటేశ్వర్లు, మల్లయ్య, శశికుమార్, చిన్నా, రాజు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి జూనియర్ అసిస్టెంట్ రాత పరీక్ష ఫలితాలు విడుదల

కొత్తగూడెం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:

సింగరేణిలో ఖాళీగా ఉన్న 177 జూనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ కోసం ఈ నెల 4వ తేదీన నిర్వహించిన రాత పరీక్ష ఫలితాలను జేఎన్‌టీయూహెచ్ డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, సింగరేణి డైరెక్టర్ (పర్సనల్) చంద్రశేఖర్‌లు శనివారం రాత్రి 8 గంటలకు సంయుక్తంగా విడుదల చేశారు. పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల వివరాలను సింగరేణి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మొత్తం 187 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షలకు 77,898 మంది హాజరయ్యారు. నెగిటీవ్ మార్కింగ్ విధానంలో పరీక్ష నిర్వహించగా 49,328 మంది అభ్యర్థులకు కనీస అర్హత మార్కులు సాధించారని, 28750 మంది క్వాలిఫై కాలేదని చెప్పారు. వారం రోజుల్లో ప్రొవిజినల్ సెలక్షన్ జాబితా ఉంటుందని, అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించి తుది ఎంపిక జాబితాను ప్రకటిస్తామని స్పష్టం చేశారు.

## వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో వేడుకలు

కొత్తగూడెం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:




వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ రెండువేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి నరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లీం మైనార్టీ పక్షపాతిగా, మహిళల జీవన జ్యోతి, సబ్బండ వర్గాల పక్షాన అనేక పోరాటాలు చేస్తూ ఉద్యమాలు చేస్తూ రాత్రనకా, పగలనకా ఎండనకా, వాననకా అలుపెరుగని పోరాటం చేస్తున్న తెలంగాణ తల్లెవి, తెలంగాణ అభినవ రాణి రుద్రమదేవి, తెలంగాణకు కాబోయే తొలి మహిళా ముఖ్యమంత్రి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సలీం ఖురేషి, దారావత్ మురళి, కిరణ్, భరత్, రామయ్య, సీతమ్మలు పాల్గొన్నారు.

## గోదావరి వరద బాధితులకు జవ్వాది కుటుంబం వితరణ

చర్ల, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:

గత జూలైలో సంభవించిన గోదావరి వరద కారణంగా ముంపునకు గురైన వరద బాధితులకు చర్లకు చెందిన జవ్వాది కెఉటుంబం వితరణ అందజేశారు. చర్ల మండలంల కొత్తపల్లి గ్రామానికి చెందిన 160 కుటుంబాలకు రూ.70 వేలు విలువ చేసే వంట సామాగ్రి, రగ్గులను శనివారం జవ్వాది కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా జవ్వాది రవికుమార్ మాట్లాడుతూ... తమ కుటుంబం తరపున ఈ ఏడాది కాలంలో రూ.2 లక్షల రూపాయలను చర్ల మండలం దుమ్ముగూడెం మండలాల పేద విద్యార్థులకు, క్రీడాకారులకు వితరణగా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్‌కుమార్, మురళీకృష్ణ, శ్రీనివాసరావు, చంద్రకళాధర్, పటేల్ వెంకటేశ్వర్లు, పడిదల సత్యనారాయణ, మునిగల మల్లయ్యలు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులపై సీఎం, సీఎండీ వివక్ష

**- రెండో రోజు కొనసాగినన సమ్మె**



*కొత్తగూడెం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:* సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్, సంస్థ సీఎండీ వివక్షత ప్రదర్శిస్తున్నారని, క్రమబద్ధీకరణ హామీ ఇచ్చి ఏండ్లు గడుస్తున్నా సమాన పనికి సమానవేతనం చెల్లిస్తామని సింగరేణి యాజమాన్యం హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా ఆ హామీలను అమలు చేస్తే చర్యలు చేపట్టకపోవడం కార్మికులకు తీరని అన్యాయం చేసినట్లేనని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. హైపర్ కమిటీ వేతనాలు అమలు, క్రమబద్ధీకరణ, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, సమానపనికి సమాన వేతనం చెల్లించాలని, లాభాల వాటాను చెల్లించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ పిలుపు మేరకు చేపట్టిన సింగరేణి కాంట్రాక్టు కార్మికుల నిరవదిక సమ్మె శనివారం నాటికి రెండోరోజుకు చేరుకుంది. సమ్మె సందర్భంగా హెడ్డాఫీస్ ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. జోలపట్టి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తున్నట్లు సంఖ్యలతో సమా ప్రకటించిన సీఎం కాంట్రాక్టు కార్మికులను విస్మరించి వివక్షత ప్రదర్శించాడని ఆరోపించారు. సుమారు 35 వేల మంది పనిచేస్తున్నారని, పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి, లాభాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం, యాజమాన్యంస్పందించకపోతే కోల్‌బెల్టు ప్రాంతాల ఉద్యమంగా సమ్మెను మలుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సత్యనారాయణ, నరాటి ప్రసాద్, ఎర్రగాని కృష్ణయ్య, కాలం నాగభూషనం, ఎల్.విశ్వనాథం, కందగట్ల సురేందర్, బీఎంఎస్ నుంచి ఇనుమూరి నాగేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐగా బాధ్యతలు చేపట్టిన నాగరాజు

*పాల్వంచ క్రైం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:* పాల్వంచ సీఐగా



నూతనంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సై నరేష్, రూరల్ ఎస్సై శ్రీనివాస్‌లు ఆయనకు పుష్పగుచ్చాన్ని అందించి స్వాగతం పలికారు.



## ఏరియా వర్క్‌షాప్‌లో సేఫ్టీ కమిటీ సమావేశం

*కొత్తగూడెం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:* సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌లో హెచ్‌వోడీ టి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఏరియా సేఫ్టీ ఆఫీసర్ కోటిరెడ్డి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ సేఫ్టీ ప్రికాషన్స్‌తో సేఫ్టీగా పనిచేయడం వల్ల మనకు మన కుటుంబానికి ఎంతో ఉపయోగకరమని, ఉద్యోగులకు కావాల్సిన సేఫ్టీ పరికరాలు ప్రతీ ఒక్కరికీ యాజమాన్యం అందజేసే విధంగా చూడాలని, అలాగే రక్షణ సూత్రాలను ఉద్యోగులకు అందుబాటులోకి ఉండే విధంగా, బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదరహిత సంస్థగా నిలపాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు శంకర్, అనీల్, ఉపేందర్‌బాబు, పిట్ కార్యదర్శి ఎండీ సత్తార్‌ఫాషా, ఎలమందల రవి, తిమోతి, సంఘవీర ఐమన్స్, ఎం.స్వామి, రామచంద్రారెడ్డి, దుర్గాప్రసాద్, ఆథార్, సీనియర్ అసిస్టెంట్ విల్సన్ తదితరులు పాల్గొన్నారు.



## పోకలగూడెంలో అన్నదానం

*చంద్రుగొండ, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 11వ రోజు శనివారం నాడు మండలంలోని పోకలగూడెం గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. టీఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ, పోకలగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు గుగులోత్ శ్రీనివాస్ నాయక్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ చిట్టి, శంకర్, హనుమ, నాగేష్, లాలు నాయక్, వినయ్, బాలాజీ, తేజావత్ శ్రీకాంత్, మున్నూరుకాపు గ్రామ నాయకులు గాదె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానంలో పాల్గొన్న సీఐ రాజు

*చుంచుపల్లి, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*



మండలంలోని బ్యారెక్స్, ధన్‌బాద్‌లో కొలువైన వినాయక మంటపాల్లో వినాయక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. టూటౌన్ సీఐ బి.రాజు, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, ఆలయ కమిటీ సభ్యులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగమణి, ఒదేలు శంకర్, రాజేశ్వరరావు, నాగరాజు, కుమార్, చెరిపల్లి నాగరాజు, జక్కుల సత్యనారాయణ, చెరిపల్లి మోహన్, శ్రీనివాస్, బాచీ, రాము, రవి, కన్ని, నరేష్, అశోక్, మోహన్‌రెడ్డి, మురాద్, చిరంజీవి, సీడీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్‌గడ్డలో అన్నదానం

*కొత్తగూడెం మున్సిపాలిటీ, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:* గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా పంజాబ్‌గడ్డ ఎనిమిదో వార్డులో శనివారం వరసిద్ధి వినాయక మందిరం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, నరాటి ప్రసాద్, వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్యలు పాల్గొని ప్రారంభించారు. భక్తులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి శ్రీనివాసరావు, కుడుపూడి వెంకటరావు, పాటి మోహన్‌రావు, చప్పిడి కోటేశ్వరరావు, పితాని శ్రీనివాసరావు, మట్టపర్తి రమేష్, చల్లంగి శ్రీనివాస్, రాయుడు మాధవ్, గెద్దాడ పుల్లయ్య, చప్పిడి



నాగేశ్వరరావు, పాటి మురళి, సత్యనారాయణ, రంగారావు, హరినాథ్, భార్గవ్, పండు, కిట్టు తదితరులు పాల్గొన్నారు.




## అమ్మవారిని దర్శించుకున్న సీఐ నాగరాజు

*పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*



పాల్వంచ సీఐగా శనివారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ నాగరాజు పెద్దమ్మతల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఆయనకు స్వాగతం పలికి శాలువ కప్పి సత్కరించారు. ఆలయ చైర్మన్ రామలింగం, ఈవో సులోచనలు ఆయనకు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదం అందించారు.

## పెద్దమ్మగుడిలో చండీహోమం

*పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*



మండలంలోని కేశవాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో శనివారం ఛండీహోమం నిర్వహించారు. మేళతాళాలు, వేదమంత్రాల నడుమ అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ఆలయం నుంచి యాగశాలకు తీసుకొచ్చి మంటపారాధన, గణపతి పూజలు జరిపిన అనంతరం ఛండీహోమం చేశారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. 13 మంది దంపతులు ఈ హోమంలో పాల్గొన్నారు. ఈవో సులోచన, పాలకమండలి అధ్యక్షుడు మహిపతి రామలింగం, చింతా నాగరాజు, గందం వెంగళరావు, సందుపట్ల శ్రీనివాస్‌రెడ్డి, మాలోత్ సువాలి, కిలారు నాగమల్లేశ్వరరావులు పాల్గొన్నారు.

## గుడిపాడు అంగన్‌వాడీ కేంద్రం రాష్ట్రంలోనే ఆదర్శం : కొత్వాల

*పాల్వంచ, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:* గుడిపాడు గ్రామంలోని అంగన్‌వాడీకేంద్రం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తుందని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని గుడిపాడులో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఎన్ఆర్ఐ ఫౌండేషర్ ఇచ్చిన నూతన టీవీని ఆవిష్కరించారు. పిల్లలు, తల్లులతో, టీచర్లు, ఆయాలతో ర్యాలీ నిర్వహించి పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు. సీడీపీవో కనకదుర్గ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కార్యకర్తలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను ప్రదర్శించి చూపడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ ఫౌండేషన్ శ్రీనివాసరెడ్డి, స్థానికులు కందుకూరి రాము, దారా చిరంజీవి, ఆరెం ప్రశాంత్, బాడిశ బిక్షం, రామకృష్ణ, పృద్వీ, టీచర్ వరలక్ష్మీలు పాల్గొన్నారు.



# గణపతి బప్పా మోరియా





జిల్లా వ్యాప్తంగా శనివారం గణేష్ నిమజ్జన వేడకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వర్షంలోనూ చిందులేస్తూ ఆనంద కేరింతలతో యువతీ యువకులు డోలు డప్పు వాయిద్యాలతో గణనాధునికి వీడ్కోలు పలికారు. గణపతిబొప్ప మోరియా అంటూ నినాదిస్తూ గణనాధుని నిమజ్జనం చేశారు.గణేషునకి భక్తులు తొమ్మిది రోజులు ఘనమైన పూజలు అందించి 10వ రోజు గణనాధున్ని గంగ చెంతకు చేర్చారు.పోలీసులు పటిష్ట బందోబస్తు నడుమ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జిల్లాలో గణేషుని నిమజ్జనం ముగించారు.














































## గణేష్ నిమజ్జనంలో అపశృతి

### డ్యూటీలో ఉన్న హెడ్‌కానిస్టేబుల్‌కు గాయాలు

ఖమ్మంక్రైం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



ఖమ్మం నగరంలోని వన్‌టౌన్ ప్రాంతంలో గణేష్ నిమజ్జనం డ్యూటీ నిర్వహిస్తున్న వన్‌టౌన్ హెడ్‌కానిస్టేబుల్‌కు యాక్సిడెంట్ అయ్యింది. వివరాల్లోకి వెళితే వన్‌టౌన్ హెడ్ కానిస్టేబుల్ సంజీవ్‌కు గణేష్ నిమజ్జనం సందర్భంగా చర్చికాంపౌండ్ వద్ద డ్యూటీ వేశారు. కాగా డ్యూటీ నిర్వహిస్తున్న సంజీవ్‌కు ఏ.పి. 31 సి.టీ 4289 రంగాచారి ఆసుపత్రివైపు నుండి విజయవాడ వెళ్లటానికి గూగుల్ సహాయంతో వెళుతుండగా సంజీవ్‌ను ఢీకొట్టింది. దీంతో సంజీవ్ కాలు విరిగి కిందపడిపోయాడు. కాగా అక్కడే ఉన్న తోటి సిబ్బంది చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## ఐలమ్మ ఆశయాలను సాధిస్తాం

### ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణలో బహుజన రాజ్యం సాధిస్తాం

### అల్లిక వెంకటేశ్వరరావు

ఖమ్మం ప్రభాతవార్త సెప్టెంబర్ 10

చాకలి ఐలమ్మ వర్ధంతిని ఖమ్మం నగరంలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్పీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నాడు ఐలమ్మ దొరలు, దేశ్‌ముఖ్‌లు, పటేల్ పట్వారీలు పాలనకు వ్యతిరేకంగా వీరోచితమైనటువంటి పోరాటం చేసి బహుజన రాజ్యం సాధించాలనే తపనతో దొరలకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. వారి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేడు తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలనకు ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడి బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన రాజ్యాన్ని సాధిస్తామన్నారు. తెలంగాణలో రోజురోజుకు బహుజనుల బతుకులు మరింత దిగజారుతున్నాయని ఆధిపత్య కుల రాజకీయాల భావజాలం, ఆధిపత్యకుల దోపిడీ రోజురోజుకు పెరుగుతుందన్నారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా పోరాడి బహుజనులకు బహుజన రాజ్యాన్ని బహుజన పాలనను సమన్యాయాన్ని సామాజిక న్యాయాన్ని అందించగలిగే ఏకైక పార్టీ బహుజన సమాజ్‌పార్టీ అని అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇంఛార్జి కుక్కల కృష్ణ, బీఎస్పీ జోనల్ కన్వీనర్ పరకాల విజయకుమారి, ఖమ్మం అసెంబ్లీ మాజీ అధ్యక్షులు అన్నెపోగు ఉపేందర్, ఖమ్మం అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎం.డి.అఫ్జల్, బీఎస్పీ జిల్లా సలహాదారులు మట్టి గురుమూర్తి పాల్గొన్నారు.



## కోయచిలక గ్రామంలో ఘనంగా గణేష్ నిమజ్జనం

### గణేష్ ఉత్సవ కమిటీలకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆర్థిక సహాయం

రఘునాథపాలెం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



కోయచిలక గ్రామంలో ఆరుసెంటర్లలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలకు రాజ్య సభ సభ్యులు గాయత్రీ గ్రానైట్ అధినేత వద్దిరాజు రవిచంద్ర (గాయత్రి రవి) రూ.1లక్ష రూపాయలు, పీర్ల సావిడి నిర్మాణానికి రూ.10వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ మొత్తాన్ని శనివారం మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ట్రస్ట్ బోర్డు సభ్యులు కనిశెట్టి నరసయ్యలు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాదంశెట్టి హరిప్రసాద్, ఉప సర్పంచ్ చెరుకూరి పూర్ణచందర్‌రావు, మున్నూరుకాపు అధ్యక్షులు మేళ్ళచెరువు రాంప్రసాద్, కార్యదర్శి మాదంశెట్టి సీతారాములు, మాదంశెట్టి హనుమంతరావు, అప్పారావు, టీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చెరుకూరి బిక్షమయ్య, రఘుపతి భూషయ్య, టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మంచుకొండ వరకు మహాసేన వాహన ర్యాలీ

### జిల్లా అధ్యక్షులు సంజీవరావు

రఘునాథపాలెం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త




జిల్లా మహాసేన మైనార్టీ ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘం సంయుక్తంగా శనివారం మహార్యాలీ నిర్వహించారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ వరకు జిల్లా అధ్యక్షులు మందా సంజీవరావు జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తొలుత ఎన్టీఆర్ సర్కిల్ నుండి 200 ద్విచక్రవాహనాలతో మంచుకొండ వరకు వాహన ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం సంజీవరావును సన్మానించారు. పేద మహిళలకు పూలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంజీవరావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మందా తిమోతి, కంచర్ల దయాకర్, ఇమ్మానియేలు, ప్రేమ్‌కుమార్, జోసెఫ్ అభిషేక్, డానియేలు, డేవిడ్‌రాజు, వేముల సత్యం, మాధవరావు, ఎన్సీపీ రాష్ట్ర కన్వీనర్ నేలాల బాలస్వామి, త్యాగరాజు, జీవరత్నం, టైటాన్స్, మార్కు దినకర మహిళా అధ్యక్షురాలు కళ్యాణి పాల్గొన్నారు.

## స్తంభాద్రి నర్సింహ స్వామి ఆలయం దర్శించిన మేయర్

కార్పొరేషన్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయం స్తంభాద్రి నరసింహస్వామి దేవాలయం (గుట్ట) నందు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, రాంబ్రహ్మం స్వామివారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు సీఎంఆర్ షాపింగ్‌మాల్ యాజమాన్యం మావూరి వెంకటరమణ, బాలాజీ, భూమాత పూర్ణచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సేవలకు చిరు 'నామ'

### నామ క్యాంప్ ఆఫీస్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రభాతవార్త ఖమ్మం సెప్టెంబర్ 10

మెరుగైన సేవలకు, సాయానికి చిరునామ ఎంపీ నామ నాగేశ్వరరావు అని రైతుబంధు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. టీఆర్ఎస్ లోక్‌సభా పక్షనేత, ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రత్యేక సిఫార్స్‌తో ఎనిమిది మందికి మంజూరైన రూ.3లక్షల 92వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కనకమేడల సత్యనారాయణతో కలిసి నల్లమల లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ నామ ప్రత్యేక చొరవతో సీఎం కేసీఆర్‌తో మాట్లాడటం వల్లనే ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు పెద్దఎత్తున అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని నల్లమల వెంకటేశ్వరరావు అన్నారు. ప్రతి పథకంలో మహిళలకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి వారిని ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. ఎంపీ ప్రత్యేక చొరవ వల్లనే పేదలకు సీఎంఆర్ఎఫ్ సాయం భారీగా అందుతుందని అన్నారు. సీఎం కేసీఆర్ దేశ్‌కీ నేత అయితేనే దేశం కూడా తెలంగాణ మాదిరిగా ప్రగతిపథంలో దూసుకుపోతుందని అన్నారు. ఇప్పుడున్న సంక్షోభంలో దేశానికి కేసీఆర్ లాంటి విజన్ ఉన్న నేత అత్యవసరమని, ఆయనకు మనమంతా మద్దతుగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ వైరారూరల్ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, నాయకులు కనకమేడల సత్యనారాయణ, పాల్వంచ మండలం తోగ్గూడెం గ్రామశాఖ అధ్యక్షులు బాదావత్ శ్రీను, పార్టీ కార్యకర్తలు భూక్యా కృష్ణ, కుంజా అశోక్, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, కృష్ణప్రసాద్, మునిగంటి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబానికి పరామర్శ**

ఏన్కూరు మండలం లచ్చుగూడెంలో ఇటీవల మృతిచెందిన నల్లమల నాగేశ్వరావు కుటుంబ సభ్యులను రైతు బంధు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు కనకమేడల సత్యనారాయణ, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, మండల నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, తదితరులు పరామర్శించి సంతాపం తెలిపారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. మృతుడి సోదరుడు శివకుమార్‌తో మాట్లాడి మనోధైర్యం కల్పించి సానుభూతి వ్యక్తం చేశారు.






# ప్రతి దళిత కుటుంబం అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**పినపాక నియోజకవర్గ టీఆర్ఎస్ ఎస్సీ సెల్ సమావేశంలో ప్రభుత్వ విప్ రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10:*

ప్రతి దళిత కుటుంబం ఆర్థిక అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో నిర్వహించిన టీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యకర్తలు, తొలి విడత దళిత బంధు లబ్ధిదారుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు దళిత బంధు పథకానికి రూకల్పన చేసి పకడ్బంధీగా అమలు అయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి రూ.10లక్షలు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. తద్వారా 30 రకాల వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పం అన్నారు. ఈ సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, వెన్న అశోక్, తోకల లత, ప్రభుదాసు, రవి, రాజ్‌కుమార్, రమేష్, రమణయ్య, ప్రసాద్, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.



## వరద తాకిడికి దెబ్బతిన్న అంతర్గతరహదారులు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10:*



మణుగూరు మండలంలో వరసగా రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ భారీ వర్షాలకు మండలంలోని పగిడేరు గ్రామంలో పోచంపల్లి వాగు పొంగడంతో 30 గ్రుాలు జలదిగ్బంధనం అయ్యాయి. అంతర్గత రహదారులు పూర్తిగా వరద తాకిడికి గురయి ద్వంసం అయ్యాయి. అంతర్గత రోడ్లతోపాటు కల్వర్టులు దెబ్బతిన్నాయి. అధికారులు వెంటనే దెబ్బతిన్న అంతర్గత రహదారులను పరిశీలించి మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

## వీరవనిత చాకలి ఐలమ్మకు ఘననివాళి

*అశ్వాపురం,సెప్టెంబర్10,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని మొండికుంట దోభీఘాట్ వద్ద శనివారం వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని గ్రామ రజకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గ్రామ రజకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రజకసంఘ నాయకులు చెన్నూరి రమేష్ మాట్లాడుతూ దొరల,భూస్వాముల గుండెల్లో సునామీ సృష్టించి,అన్యాయంపై వీరోచితంగా పోరాడిన వీరనారీ చిల్యాల ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని ఆమె ఆశయసాధనకై కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ మాట్లాడుతూ భూమికోసం,భుక్తికోసం,వెట్టి చాకిరి నుండి విముక్తికోసం, దున్నేవాడిదే భూమి అంటూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె పాత్ర మరవలేనిదన్నారు. చెన్నూరి వెంకన్న, రాజమల్లు, ఎల్లయ్య, కుమ్మరికుంట్ల సత్యం,సోమారపు బాబు,నూతలపాటి నాగేశ్వరరావు, వెంకటేష్,పొడగంటి సురేష్,సోమారపు సంజీవ,మహిళలు పాల్గొన్నారు.

## పోషణ మాసోత్సవాలు

*అశ్వాపురం,సెప్టెంబర్10,ప్రభాతవార్త.*



గొందిగూడెం కొత్తూరు పంచాయితీలోని ఎడమవారి గుంపు,ఎ లుకలగూడెం, కొత్తూరు అంగన్‌వాడీ కేంద్రాలలో శనివారం పోషణ మాసోత్సవాలను అంగన్‌వాడీ టీచర్లు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన గొందిగూడెం ఎంపీటీసీ కొమరం చిట్టెమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణీలకు అందజేసే పౌష్టికాహారం అందరూ తీసుకోవాలని,క్రమం తప్పకుండా ఆరోగ్యపరీక్షలు చేయించుకుంటూ, ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేయించుకోవాలని అన్నారు .గర్భిణీలను బరువులు తీసి,1000రోజుల ప్రాముఖ్యాను వివరించి, వారికి సీమంతాలు నిర్వహించారు.అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ధనలక్ష్మి, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, ఆశావర్కర్ వెంకటరమణ,వీఓ గోవిందమ్మ,అంగన్‌వాడీ టీచర్లు గురువమ్మ, నాగమణి,దేవి,కళ్యాణి,హేమలత,శారద,బాలింతలు పాల్గొన్నారు.

## వీరనారి ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు

**మధ్యాహ్న భోజనం కార్మికుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రమ**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10:*



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్నం భోజనం పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నాయని వీరనారి ఐలమ్మ స్ఫూర్తితో మధ్యాహానం భోజనం పథకం రక్షణ కోసం పోరాటాలు చేయాలని మధ్యాహ్న భోజనం కార్మికుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రమ అన్నారు. ఆమే శనివారం మణుగూరు శ్రామిక భవన్ సీపీఎం కార్యాలయంలో జరిగిన జిల్లా రెండో మహా సభలో పాల్గొని మాట్లాడారు. సమరశీల పోరాటాల రూపకల్పన కోసం అఖిల భారత మహాసభలను హైదరాబాద్‌లో నవంబర్‌లో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎజె.రమేష్, బ్రహ్మాచారి, గద్దల శ్రీనివాసరావు, నెల్లూరి నాగేశ్వర్‌రావు, కొడిశాల రాములు, జిలకర పద్మ, రామలక్ష్మి, శివమ్మ, వెంకటనర్సమ్మ, నర్సింహారావు, కాంతారావు, ఈశ్వర్‌రావు, నాగమణి, నాగలక్ష్మి, చిలకమ్మ, సుల్తానా, అరుణ, సీతా, చిన్నక్క, సమ్మక్క, రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10:*

మణుగూరు మండలంలోని ఐలమ్మనగర్ నందు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చాకలి ఐలమ్మ నగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత ఐలమ్మ స్తూపం వద్ద ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఇందుకోసం ఐలమ్మ స్ఫూర్తితో పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మన రజక సంఘం మండల అధ్యక్షులు ముక్కెర రామస్వామి, తెలంగాణ ఉద్యమ నాయకులు ఎడ్ల శ్రీనివాస్, అభివృద్ధి కమిటీ సభ్యులు రాపర్తి శ్రీహరి, నరహరి, కుమ్మరికుంట్ల సుధాకర్, సోమేష్, రమేష్, బిక్షపతి, సరిత, వెంకటమ్మ పాల్గొన్నారు.



## కారుణ్య నియామకాల ప్రక్రియ వేగవంతం చేయాలి

**మణుగూరు ఏరియా పర్సనల్ విభాగం అధికారుల సమీక్ష సమావేశంలో డీజీఎం (పర్సనల్) రమేష్**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10ః

మణుగూరు ఏరియాలో కారుణ్య నియమాకాల ప్రక్రియతోపాటు షాప్ ఉద్యోగుల వివరాలు, పాటించాల్సిన నిబంధనలు అన్ని రకాల పనులను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన శనివారం ఏరియా పర్సనల్ డిపార్టుమెంటు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని పనులను సమర్థవంతంగా నిర్వహించాలని పర్సనల్ విభాగం అధికారులకు, సంబంధింత క్లర్కులకు సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్, వీ.రామేశ్వర్‌రావు, ఎండీ మదార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలంపై కన్నేసి కబ్జా

**-అక్రమ నిర్మాణాలను అడ్డుకోకపోతే..ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అయ్యే ప్రమాదం పొంచి ఉంది**

**-అఖిలపక్ష జేపసి నాయకులు**

*మణుగూరు క్రైమ్,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో కొంత మంది కబ్జారాయుళ్లు ప్రభుత్వ స్థలంపై కన్నేసి, ఆక్రమించి అక్రమంగా ఇళ్ల నిర్మాణాలకు తెరలేపారని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం మణుగూరు మండల అఖిలపక్ష జేఏసి ఆధ్వర్యంలో నాయకులు గురజాల గోపి(కాంగ్రెస్) బి.అయోధ్య (సిపిఐ) వట్టం నారయణదొర (టిడిపి) మణుగూరు తహశీల్దార్ నాగరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష జేఏసి నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలాన్ని కొందరు ఆక్రమించి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి తమదే స్థలం అంటూ కబ్జాదారులు ఇటు ప్రజలను అటు అధికారులను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా ప్రభుత్వం యంత్రాంగం, రెవిన్యూ సిబ్బంది చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అయ్యే ప్రమాదం పొంచి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. నాయకులు బూర్గుల నరసయ్య, రవి, వేణు, షకీల్,రమేష్,కిషన్ నాయక్,వంశీ,పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందులో పురాతన విగ్రహం లభ్యం

**- నలభై ఏళ్ల క్రితం కట్టిన గద్దె కింద దర్శనం- పూజలు చేసిన స్థానికులు- గుడి కట్టుకుంటామంటున్న స్థానికులు**



**ఇల్లెందు, ప్రభాతవార్త :** నలభై ఏళ్లకుపైగా కట్టిన ఓ గద్దె కింద పురాతన విగ్రహం లభ్యమైన సంఘటన శనివారం ఇల్లెందు పట్టణంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులోని సంజీవయ్య కాలనీ మమిడి చెట్ల బడి ఆవరణలో విగ్రహం లభ్యమైంది. 40 ఏళ్ల క్రితం వినాయక చవితి, శ్రీరామ నవమి ఉత్సవాల నిర్వహణ కొరకు ఒక గద్దె నిర్మించడం జరిగిందని తెలిపారు. సుక్కల సత్యం అనే వ్యక్తి గుడి, బడి కొరకు స్థలం ఇచ్చారని చెబుతుంటారు. తాండూరి బాలయ్య, పొన్నం లక్ష్మినారాయణ అనే వ్యక్తులు కలిసి అక్కడ గద్దె నిర్మించారని స్థానికులు అంటున్నారు. అప్పటి నుంచి వినాయక చవితి, శ్రీరామ నవమి ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ పట్టణ ప్రకృతి వనం పేరుతో మొక్కలు నాటిన క్రమంలో గద్దె ఉందని వేడుకలు చేయాలని కోరగా తర్వాత మాట్లాడుదామని తెలిపారన్నారు. పరిస్థితుల వల్ల బడి కట్టడం జరిగిందని, గుడి నిర్మించడం సాధ్యం కాలేదని తెలిపారు. వేరే మార్గం లేక పక్కన వినాయక నవరాత్రులను నిర్వహిస్తున్నామన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా కార్యక్రమాలు చేస్తున్న క్రమంలో ఆ గద్దె పక్కన కొందరు యువకులకు శబ్దం రావడంతో అనుమానం వచ్చి చూడగా ఆ గద్దెకు ఒక పక్క సిమెంటు పెచ్చులు ఊడిపోయాయని తెలిపారు. దానిని పూర్తి స్థాయిలో పరిశీలించగా, పురాతన విగ్రహం కనిపించిదని తెలిపారు. వెంటనే స్థానికులు పూజారులకు తెలిపి పూజలు చేశామని తెలిపారు. ఇకనైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి ఆ స్థలాన్ని తమకు కేటాయిస్తే గుడి నిర్మించుకుంటామని అంటున్నారు. దీంతో విగ్రహం బయట పడిందన్న విషయం తెలియడంతో స్థానికులే కాకుండా చుట్టు పక్కల వారు తండోపతండాలుగా వచ్చి ఆ పురాతన విగ్రహాన్ని చూసి వెళ్తున్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి




**టేకులపల్లి,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 37వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. సీపీఐ జిల్లా కౌన్సిల్ గుగులోత్ రాంచందర్ మాట్లాడారు. నిజాం నిరంకుషత్వం రాజ్యమేలుతున్న కాలంలో తెలంగాణలో ఆనాటి సామాజికి పరిస్థితులు అత్యంత దుర్భరంగా ఉండేవని, అణగారిన ప్రజలు దొరలు భూస్వాములు పటేల్ పట్వారిలకు భయపడుతూ భిక్కు భిక్కుమంటూ దయనీయ పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలకు ఆమే పోరాట పట్టిన ఎంతో శృతి దయకమని అన్నారు. భూమి కోసం భూక్తి కోసం అనగారిన వర్గాల కోసం ప్రణాలను పణంగా పెట్టి సాయుధ పోరాటాన్ని ఉధృతం చేశారని, ఆ పోరాటాల శృతితో మరిన్ని ప్రజా పోరాటాలు నిర్వహించారని అన్నారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఎజ్జు భాస్కర్, లక్ష్మణ్, వాసం భద్రయ్య, అయిత శ్రీరాములు, బానోత్ వీరన్న, సుందర్‌పాల్, రవీందర్, మధు, సోని , విజయలక్ష్మి, విజయమ్మ, భారతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి వెళ్లే రథాలకు స్వాగతం పలికిన మున్సిపాలిటీ






**ఇల్లెందు, ప్రభాతవార్త :** శరన్నవరాత్రులు ముగించుకొని గణపతులు నిమజ్జనానికి విచ్చేయుచున్న ఉత్సవ రథాలకు ఇల్లెందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం స్థానిక జగదాంబ సెంటర్లో ఘన స్వాగతం పలికారు. ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ కమీషనర్ అం కు శా వ లి, మున్సిపల్ కౌన్సిలర్లు రథాలకు ఘనస్వాగతం పలికారు. ఒకవైపు కురుస్తున్న వర్షానికి యువకులు వివిధ వార్డుల నుంచి గణపతులను రథాలపై అలంకరించి నిమజ్జనానికి బయలు దేరారు. రథాలకు ఏటా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వాగతం పలకడం ఆనవాయితీగా వస్తుంది. దానిలో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులో ఏర్పాటు చేసిన పందిళ్లలో గణపతి నవరాత్రులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పందిళ్లలో అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉద్వాసన కార్యక్రమాల అనంతరం గణపతి ఉత్సవ కమిటీలు నిర్వహించిన విధంగా శనివారం నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. పట్టణంలో ఏ వార్డులోని గణపతులు ఆ వార్డుల్లో ఊరేగింపులు ఏడతెరపి లేకుండా కురుస్తున్న వర్షంలో కూడా ఊరేగింపులు నిర్వహించి నిమజ్జనాలకు బయలుదేరారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# రికార్డు స్థాయిలో బాసిత్ నగర్‌లో లడ్డు పాట

**కామేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం బాసిత్ నగర్ రాజీవ్‌గాంధీ సెంటర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహించిన లడ్డూ పాటలో బానోతు శ్రీను రూ.63వేలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. మండల స్థాయి లోనే ఈ పాట అత్యధికం.రికార్డు స్థాయిలో లడ్డు పాటను కైవసం చేసుకున్న శ్రీనును ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు శనివాం అభినందించారు.తొలుత గణేషునికి సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి వేలం ప్రక్రియను నిర్వహించడం జరిగింది.




## సమస్యలు పరిష్కరించకుంటే అసెంబ్లీ ముట్టడిస్తాం



**టేకులపల్లి, ప్రభాతవార్త:** కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే అసెంబ్లిని ముట్టడిస్తామని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జెఏసి నాయకులు డి.ప్రసాద్, గుగులోత్ రాంచందర్, ఆర్. శ్రీనివాస్‌లు కోటి లింగంలు సింగరేణి యాజమాన్యంను డిమాండ్ చేశారు. కోయగూడెం ఓసి సింగరేణి కాలనీలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమ్మె రెండో రోజు సమ్మెలో పాల్గొని జయప్రదం చేశారని తెలిపారు. కాంట్రాక్టు కార్మిక సంఘాలతో చర్చలు జరపాలని,సమస్యలు పరిష్కరించకుంటే అసెంబ్లిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వీరన్న, ఐత శ్రీరాములు, భద్రయ్య, శివచారి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలో పెరుకుపోతున్న చెత్త



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన టేకులపల్లి గ్రామ పంచాయతీలో చెత్త పెరకపోతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని పంచాయతీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ పరిధిలో గల భీంసింగ్‌తండాలో గత 15 రోజుల నుండి చెత్త పెరకపోయిందని దిని వలన తండా వాసులకు దోమలు,ఈగలతో జ్వరాల భారిన పడుతున్నామని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పెరకపోయిన చెత్తను తోలగించాలని విజ్ఞప్తి చేశారు. లేని యేడల గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని పలువురు హెచ్చరించారు.

## కాళీమాత గుడి ప్రాంగణంలో లడ్డుపాట రూ.17,316



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు పట్టణంలోని రెండో వార్డు కాళీమాత ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో శనివారం లడ్డూ వేలం నిర్వహించారు. లడ్డూ వేలం పాటలో కొండపల్లి సంపత్, ఉమా దంపతులు రూ.17,316లకు పాడుకొని లడ్డూ కౌవసం చేసుకున్నారు. అదే విధంగా పట్టు వస్త్రాలు ధర్మల నర్సింగం, రమ దంపతులు రూ.3,016కు, అమ్మవారి చీరను బోశాల నిర్మల రూ.6,416కు పాడుకున్నారు. కార్యక్రమంలో గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు అందె భరత్, నేలమరి నాగరాజు, చింతలచెరువు నరేష్, ఎస్‌కె రహీం, దాసరి నాగేంద్రబాబు, చింతలచెరువు అన్నమయ్య, ఓకే శ్రీను, బోశాల బన్ను, చిట్యాల శ్రీను, సాయి, డి.రమేష్, జగన్, సాయికృష్ణ, సుమంత్, రాజేందర్, నాగేశ్వరరావు, దాసరి సంతోష్, కూతురు కిరణ్, కొత్తపల్లి నవతేజ తదితరులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండలంలోని మేళ్లమడుగు గ్రామానికి చెందిన యువకుడు ఆత్మహత్య జరిగిన సంఘటన శనివారం జరిగింది. బోడు పోలీసుల కథనం ప్రకారం మేళ్లమడుగు గ్రామానికి చెందిన ఈసం ప్రకాష్ (22)తండ్రి మందలించాడని ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో 8వ తారీఖు పురుగు మందు తాగగా కుటుంబ సభ్యులు గుర్తించి కొత్తగూడెం వైద్యశాలలో చికిత్స పోందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# గిరిజన విద్యార్థులకు ఆశ్రమ పాఠశాలలే దేవాలయాలు

దమ్మపేట రూరల్, (ప్రభాతవార్త :

గిరిజన విద్యార్థుల అభ్యున్నతి కోసం ఉన్న ఆశ్రమ పాఠశాలలే గిరిజన విద్యార్థులకు దేవాలయాల వంటివని, ఆశ్రమ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవడం విద్యార్థినిల భాధ్యత అని జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం పెద్దగొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో గత 4రోజులుగానిర్వహిస్తున్న ' స్వచ్ఛ ఆశ్రమ్' కార్యక్రమంలో పాల్గొన్నారు. 5 వరోజు ఏటిడిఓ చంద్రమోహన్‌తో కలిసి కొబ్బరి మొక్కను నాటారు. పైడి మాట్లాడుతూ ప్రతి రోజు ఒక్కో విదంగా ఆశ్రమాలను స్వచ్ఛందంగా శుభ్రపరుచుకుంటూ విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు మమేకమై పనిచేస్తున్నారని



అన్నారు. దార్మింటరీ గదులు, డైనింగ్ హాల్స్, టాయిలెట్స్, వాష్ రూమ్స్ క్లీనింగ్, వంటి పనులే గాక ప్రకృతిని ఆస్వాదించేలా పెంచడం, మొక్కలను నాటడం వాటిని సంరక్షించడం వంటి పనులు, పాఠశాల ఆవరణలకు రంగులు వేయించడం, తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచి ,విద్యా సూక్తులను వ్రాయించడం వంటి పనులు చేపడుతూ ఆశ్రమ పాఠశాల అద్భుతంగా ఉందన్నారు. ఇక్కడి పాఠశాలలో విద్యార్థులు మంచి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దబడి, విద్యల్లోనూ, క్రీడల్లోనూ ఉన్నత శిఖరాలను అధిరోహించారని అన్నారు. . ఇటీవల జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన పాఠశాల డిప్యూటీ వార్డెన్ కె. నాగమణి, పిఇడి అన్నెం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయురాలు కన్నమ్మ లను జడ్పిటిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానొపాధ్యాయు రాలు కె. విజయలక్ష్మి , స్థానిక సర్పంచ్ తోట నాగమణి ,జలగం వాసుబాబు, స్థానికులు జలగం యోగానందరావు, ఏయంసి వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యత వజ్రోత్సవ వేడుకలు విజయవంతం చేయండి

సత్తుపల్లి, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవ వేడుకలలో భాగంగా సత్తుపల్లి పట్టణంలో ఈనెల 16, 17, 18వ తేదీలలో మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించ తలపెట్టిన జాతీయ సమైక్యత వజ్రోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని నియోజకవర్గ శాసన సభ్యులు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. శనివారం సత్తుపల్లి పట్టనంలోని ఎంఆర్ గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి అధికారులు, ప్రజా త్రినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ 2022 సెప్టెంబర్ 17 నాటికి 75వ సంవత్సరలోకి అడుగిడుతున్న సందర్భంగా ఏడాది పాటు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన జాతీయ సమైఖ్య వజ్రోత్సవ వేడుకలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు సత్తుపల్లి పట్టణంలో 16వ తేదీన 15 వేల మంది జనాబాతో భారీగా





ర్యాలీ నిర్వహించ తల పెట్టినట్లు తెలిపారు. ఈ ర్యాలీలో నియోజకవర్గంలో ఐదు మండలాలలోని ప్రజా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, పలు స్వచ్ఛంద సంస్థల వారు 3 వేల మందికి తగ్గకుండా మూడు రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 17న హైదరాబాదులో బహిరంగ సభ, 18 న జిల్లా కేంద్రంలోని స్వాతంత్ర సమరయోధులు, కవులు, కళాకారులకు సన్మాన సత్కార కార్యక్రమాలతో పాటు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ, ఏసీపీ ఎన్. వెంకటేష్, సీఐ టి. కరుణాకర్, తహసీల్దార్ టి. శ్రీనివాసరావు, కమిషనర్ కోడూరి సుజాత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, కౌన్సిలర్లు వీరపనేని రాధిక బాబి, షేక్ చాంద్‌పాషా, మట్టా ప్రసాద్, సర్పంచ్‌లు మందపాటి శ్రీనివాసరావు, తుమ్మూరు సరస్వతి దామోదర్ రెడ్డి, నియోజకవర్గంలోని సర్పంచ్‌లు , ఎంపీటీసీలు, అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ

కామేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వర్ధంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కోరారు.ఐలమ్మకుభారతరత్న ప్రకటించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు.కామేపల్లి మండలం పండితాపురం అంబేద్కర్ సెంటర్‌లో చాకలి ఐలమ్మ 37వ,వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మల్లిబాబు యాదవ్ పాల్గొని



మాట్లాడుతూ....భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం,పోరాట తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికిచాటిన నిప్పు కనిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు.ప్రభుత్వం ఆమె జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని అన్నారు.తొలుత ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించి సేవలను కొనియాడారు.ఈ వర్ధంతి వేడుకలలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ మాదిగ, లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్, కొమ్మినేపల్లి మత్స్య శాఖ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, నాయకులు తిరుపయ్య, రవి, కిషన్, వినోద్, సర్వయ్య, మేకల లక్ష్మీనారాయణ యాదవ్, సతీష్,వెంకన్న, వీరన్న,రవి,శ్రీధర్ పాల్గొన్నారు.

## గోపాల్‌రెడ్డి సన్మానం

కామేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:

గోవిందాలలో జై హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి,మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు,ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డిలు శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జై హనుమాన్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.కాగా ఉత్సవ



కమిటీ గోపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించింది.

## తెలంగాణ తెగువశాలి ఐలమ్మ

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ

నిజాం అండతో కొనసాగిన దొరలు, దేశ్‌ముఖ్‌ల ఆగడాలను అణిచివేతను ఎదిరించిన తెలంగాణ తెగువశాలి చాకలి ఐలమ్మ అని హన్మకొండ జాక్ చైర్మన్ తాడిశెట్టి క్రాంతి కుమార్ అన్నారు. శనివారం కేంద్రం న్యూలయోలా హైస్కూల్‌లో ఐలమ్మ 37వ వర్ధంతికి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. వీరవనిత అయిన చాకలి ఐలమ్మ సామాజిక, ఆధునిక పరిణామానికి నాంది పలికిన వీర వనిత చిట్యాల ఐలమ్మ నేటి తరం ఉద్యమాలకు స్ఫూర్తి కావాలని అన్నారు.




## ఉపసర్పంచ్ పై ఆరోపణలు కొట్టేసిన లోకాయుక్త

దమ్మపేట రూరల్ ,సెప్టెంబర్10 ప్రభాతవార్త :

గత కొంతకాలంగా మండల పరిధిలోని మందలపల్లి గ్రామ పంచాయితీలో సర్పంచ్, ఉపసర్పంచ్ ల మధ్య సరైన పొంతన లేకుండా ఒకరి పై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ మందలపల్లి గ్రామపంచాయితీలోని అంతర్గత విషయాలను బట్టబయలు చేసినసంగతి తెలిసిందే. అట్టి క్రమంలోనే పంచాయితీ సర్పంచ్ ఒక సందర్భంలో ఉపసర్పంచ్ గారపాటి సూర్య తనను కులం పేరుతో దూషించి అవమానించారని ఆరోపిస్తూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం, కేసులు బనాయించడం వంటి అనేక ఘటనలు మండల ప్రజలు గమనించారు. ఎట్టకేలకు సర్పంచ్ లోకాయుక్తను ఆశ్రయించడంతో వాదనలు జరిగిన పిమ్మట సాక్ష్యాధారాలను పరిశీలించిన పిమ్మట ఉపసర్పంచ్ పై చేసిన ఆరోపణలలో వాస్తవం లేదని లోకాయుక్త కోర్టు తీర్పు ఇచ్చినట్లు ఉపసర్పంచ్ గారపాటి సూర్యనారాయణ శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## కామేపల్లిలో కుండపోతగా వర్షం



కామేపల్లి,సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :

కామేపల్లి మండలంలో శనివారం కూడా కుండపోతగా వర్షం కురిసింది.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణితో వర్షం దంచి కొట్టింది.అల్పపీడన ద్రోణితో కురుస్తున్న వర్షాలతో మండల రైతులు ఊపిరిపీల్చుకున్నారు.పత్తి చేలకు, వరి పైరుకు సాగునీరు కోసం రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో గత 3రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో పంట పొలాలకు ప్రాణం పోసినట్లయిందని రైతులు ఈ సందర్భంగా తెలిపారు.వర్షంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.ఏడతెరిపి లేని వర్షంతో సామాన్య ప్రజలు అవస్థలకు లోనైయ్యారు.పల్లెల్లో అంతర్గత రహదారులు బురదమయం అయ్యాయి.చిత్తడి చిత్తడిగా మారడంతో నడకే నాట్యంగా మారింది.

## ఎర్నేనిపై దాడి అమానుషం

కామేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:

బీజేపీ నేత,కమ్మ మహాజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్నేని రామారావుపై గుర్తు తెలియని దుండగులు దాడికి పాల్పడటం పట్ల బీజేపీ రాష్ట్ర నాయకులు భాగం రంగారావు, భూక్యా శ్రీనునాయక్, జిల్లా సీనియర్ నాయకులు పోలూరి రామచంద్రయ్య, కొమ్మినేని భద్రయ్య, జాలె శ్రీనుయాదవ్, వేముల వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు జర్పుల రామారావు శనివారం అన్నారు.దాడికి పాల్పడిన దుండగులను పోలీసులు గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఎర్నేని బీజేపీలో,కమ్మ మహాజన సంఘంలో అంచెలంచెలుగా ఎదగడను జీర్ణించుకోలేకనే పాశవికంగా దాడికి పాల్పడడం సిగ్గుచేటని విమర్శించారు.ఎర్నేనికి అండగా ఉంటామన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రాయపర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అంబేద్కర్ నగరకాలనికి చెందిన ఐత యాకమ్మ ఇటీవల అనారోగ్య ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన అంబేద్కర్ సంఘం సభ్యులు ఆరువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఐత రాంచందర్, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు, ఐత బ్రహ్మం, అంబేద్కర్ అవార్డు గ్రహిత, ఐత మల్లేష్, నల్ల యాకయ్య, ఐత శ్రీనివాస్, ఐత రంజిత్, ప్రవీణ్, గౌరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి





*వైరా, సెప్టెంబర్10,ప్రభాతవార్త:*

పట్టణ రజక సంఘం అధ్యక్షులు ఏదునూరి శ్రీను ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ అలియాస్ చిట్యాల ఐలమ్మ 37వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ కార్యాలయం వదనద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ అధ్యక్షులు సంఘం నాయకులు సంగెపు వెంకన్న, ఏదునూరి చిన్న శ్రీను, రేమల్లి కోటేశ్వరరావు, ఏదునూరి చిన్న వెంకన్న, ఏదునూరి చిన్న కోటయ్య, కోకినేని నాగేశ్వరరావు, 3వ వార్డు కౌన్సిలర్ ఏదునూరి పద్మజ, జోగినిపల్లి వెంకన్న, గరిడేపల్లి నారాయణ, గడసందుల పెద్ద దర్గయ్య, కన్నెగంటి లాలయ్య, బాసాటి ఆనందరావు, బాసాటి జనార్ధన్‌రావు, ఏదునూరి రాము, తాళ్లూరి నవీన్, రేమళ్ళ సురేష్, ఏదునూరి సురేష్, అనుమోలు వెంకీ, తెనాలి చిరంజీవి, రేగళ్ళ వీరభద్రం, మంకెన ఉపేంద్ర, ఏదునూరి నర్సింహారావు, వీరయ్య, ఏదునూరి సైదులు, యల్లావుల సురేష్, పగిడిపల్లి శ్రీను, బాసాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**ఐద్వా ఆధ్వర్యంలో.....** ఐద్వా వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు, చాకలి ఐలమ్మ 37వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శనివారం ఐలమ్మ విగ్రహానికి ఐద్వా సీనియర్ నాయకులు చావా కళావతి, గండగలపాడు గ్రామంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఐద్వా వైరా పట్టణ అధ్యక్షురాలు మచ్చా మణి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్ళు భూక్యా విజయ, బత్తుల ప్రమీల, బందెల అమృతమ్మ, తాటి కృష్ణకుమారి, దుద్దుకూరు వీరమ్మ, రాచబంటి విజయ, దుద్దుకూరి సీతారామమ్మ, దొంతెబోయిన రాధమ్మ, చిత్తారి నాగమ్మ, భూక్యా సృజన, నాగలక్ష్మి, ఆదిలక్ష్మి, నాగమణి, రజిని, సరస్వతి, కల్పన, తిరపమ్మ తదితరులు




## చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

*కారేపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10*



విశ్వనాధపల్లిలో శనివారం చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు నియోజకవర్గ ఇంచార్జి రేగళ్ల మంగయ్య మాట్లాడుతూ భూమి,బుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం కులమతాలకు అతీతంగా నిస్వార్ధంగా జరిపిన సాయుధ పోరాటం వెలకట్టలేనిదన్నారు తెలంగాణ సాయుదపోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన తెగువ వీరోచిత పోరాటం నేటి తరానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో కణతాల ఉపేందర్, దాసరి సైదులు, ఎడారి వెంకన్న, బెల్లంకొండ సత్యం, శ్రీను, వినయ్, దాసరి యశోద, బి పద్మ, కణతాల సావిత్రి పాల్గొన్నారు

## గణపతిని నిమజ్జనం చేసిన వెంకటపతిరాజు



*వైరా, సెప్టెంబర్10,ప్రభాతవార్త:*

సోమవరం గ్రామంలోని నల్ల చెరువులో శనివారం గణపతి నిమజ్జనం కార్యక్రమాన్ని వైరా తహశీల్దార్ నారపోగు అరుణ, మున్సిపాలిటీ కమీషనర్ వెంకటపతిరాజు, ఎస్సై శాఖమూరి వీరప్రసాద్ శనివారం ప్రారంభింఆరు. మొట్టమొదట సుందరయ్యనగర్ సాయిబాబా మందిరం నందు ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహానికి ప్రత్యేకంగా పూజలు చేసి స్వయంగా కమీషనర్ వెంకటపతిరాజు, ఎస్సై శాఖమూరి వీరప్రసాద్ తెప్ప మీద చెరువులోకి వెళ్లి మట్టి గణపతిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ అనిత, ఐద్వా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్‌రావు, ప్రసాద్, మిద్దె సుబ్బారావు, లగడపాటి బోసు, మున్సిపాలిటీ, తహశీల్దార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## .అఖిలపక్ష సన్నాహక సమావేశ ఆహ్వానం

*బోనకల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*

తెలంగాణ విలీన జాతీయ సమైక్యత వారోత్సవాలను ఈ నెల 16,17,18వ తేదీలలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినది. ఇట్టి కార్యక్రమాల అమలును ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించి ఉన్నారు. ఇందులో భాగంగా ఈనెల 16న మధిర శాసన సభా నియోజవకర్గ కేంద్రమైన మధిర పట్టణంలో భారీ సమైక్యత ర్యాలీని నిర్వహించాలని తలపెట్టనైనది. అట్టి ర్యాలీ నందు పాల్గొనుటకు బోనకల్ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల నుండి సుమారు 3వేల మందిని తరలించాలని మధిర నియోజకవర్గ సన్నాహక కమిటీ నిర్ణయించారు.ఈ కార్యక్రమంకు తరలివెళ్ళుటకు బోనకల్ మండల పరిధిలోని వివిధ అన్ని రకాల తమ తమ పార్టీల మండల అద్యక్షులతో అఖిలపక్ష సమావేశాన్ని ఈ నెల 12 ఉదయం 10:30గంటలకు బోనకల్ రైతు వేదిక నందు ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశానికి మండలంలోని అన్ని పార్టీల అద్యక్షులు సకాలంలో హాజరై తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని, అదే విధంగా తమ తమ పార్టీల నుండి ప్రజలను బోనకల్ మండలంలో ఏర్పాటు చేసిన బస్సులలో భారీగా తరలివెళ్ళి మధిర నందు ఏర్పాటు చేసిన మెగా ర్యాలీలో పాల్గొనుటకు గాను సహకరించవల్సిందిగా ఆహ్వానించారు. ఇట్టి సమావేశంనకు ఈ క్రింద ఉదాహరించిన మండల పాలకవర్గంలో ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, కో ఆప్షన్ సభ్యులతో పాటు ఎంపీడీవో, తహశీల్దార్, ఎస్‌హెచ్‌వో, మెడికల్ ఆఫీసర్ పీహెచ్‌సి, మండల వ్యవసాయ అధికారి, ఎంపీవో, ఐకెపి ఎపీఎం, ఎంఈవో, ఏపీవో, అందరు పంచాయితీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు వారి సిబ్బందితో పాటు అఖిలపక్ష సన్నాహక సమావేశానికి హాజరు కావాల్సిందిగా ఆహ్వానించారు.

## విద్యార్థికి ఘన సన్మాన కార్యక్రమం



*వైరా, సెప్టెంబర్10,ప్రభాతవార్త:*

స్థానిక వాణి వివేకానంద విద్యాలయం వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు సంగెపు కృష్ణ, అరుణ దంపతుల కూతురు సంగెపు జ్యోత్స్న 2022 పరీక్షలో 720 మార్కులకు గాను 555 మార్కులు సాధించిన విద్యార్థిని 1 నుండి 10వ తరగతిలో 9.7 జిపిఏ సాధించింది. నీట్‌లో మంచి మార్కులు సాధించినందుకు గాను పాఠశాల యాజమాన్యం కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ వాణి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాల్ చైర్మన్ జైపాల్, మేమున్నాం స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ గంధం భార్గవ్, మిట్టపల్లి నాగి, దార్న శేఖర్, సూర్యదేవర శ్రీధర్, స్పోకెన్ ఇంగ్లీష్ ఎం.భాస్కర్, షేక్ రహీం, ఏదునూరి శ్రీను, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన కమీషనర్



*వైరా, సెప్టెంబర్10,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలో గణేస్ నిమజ్జనం సందర్భంగా సోమవరం నల్లచెరువులో నిమజ్జనం ఏర్పాట్లను వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, కమీషనర్ వెంకటపతిరాజు పరిశీలించారు. అనంతరం నిమ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*వైరా, సెప్టెంబర్10,ప్రభాతవార్త:*



వైరా అయ్యప్పస్వామి దేవాలయం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. తిరువులాయపాలెం మండలం బీరోలికి చెందిన మూల నాగరాజు(35) ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



*కారేపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10*

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని సీతారాంపురం సర్పంచ్ బానోతు మారు సక్రు నాయక్, శాంతినగర్ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నామా నాయక్ అన్నారు. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛ ఆశ్రమ పాఠశాలలో మొక్కలను నాటారు వాతావరణ ప్రతికూల పరిస్తితులను అధిగమించాలంటే అడవుల ప్రాధాన్యత ఎంతో ఉందన్నారు నేడు వాతావరణంలో మార్పులు సంబవించటానికి చెట్లను నరికివేయడమే ప్రధాన కారణమన్నారు స్వచ్ఛమైన గాలి, సంపూర్ణ ఆరోగ్యాన్ని సమకూర్చే చెట్లు మానవాళికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,సిబ్బంది, విదా ్యర్థులు పాల్గొన్నారు.

## మాణిక్యారంలో కొండచిలువ హతం

*కారేపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10*



మాణిక్యారం పంచాయతీ పరిధిలోని పాత గ్రామపంచాయతీ ఆఫీసువద్ద కొండచిలువను శుక్రవారం రాత్రి గ్రామస్తులు చంపివేసారు. ఆఫీసు పక్కనే ఉన్న ఒక ఇంట్లో కోడిపిల్లలు బాగా అరుస్తుండటంతో ఇరుగుపొరుగు వ్యక్తులు గమనించగా కొండచిలువ కనిపించింది. దాంతో దానిని హతమార్చినట్లు స్తానికులు తెలిపారు.గ్రామానికి పక్కనే అటవీ ప్రాంతం ఉండటంతో అటునుండి వచ్చినట్లుగా బావిస్తున్నారు

## జ్యోత్స్నని సన్మానించిన జెడ్పిటిసి

*వైరా, సెప్టెంబర్10,ప్రభాతవార్త:*



నీట్ పరీలో ప్రతిభ కనబరిచిన స్నానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన సంగెపు జ్యోత్స్నని వైరా జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమ్మిక రామారావు, ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, ఎక్స్‌సర్వీస్ మెన్ కొడిదల కోటేశ్వరరావు, అమ్మిక కొండలరావు, సంగెపు రామకృష్ణ, విద్యార్దిని తల్లిదండ్రులు కృష్ణ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అయిలమ్మ

**-రజక వృత్తికి వన్నెతెచ్చిన ఐలమ్మ -విగ్రహావిష్కరణ సభలో వక్తలు**

*తల్లాడ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10*

ఆనాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూస్వామ్య పెట్టుబడిదారులపై వీరోచితంగా పోరాటం చేసిన రజక బిడ్డ చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకుని రజకులు ముందుకు సాగాలని రజక వృత్తిదారుల సంఘ రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ్య, మా రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి మాచర్ల ఉప్పలయ్య, తల్లాడ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, రజక సంఘం జిల్లా కార్యదర్శి వేల్పుల బుజ్జి పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని అన్నారుగూడెంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన చాకలి అయిలమ్మ విగ్రహాన్ని సర్పంచ్‌లు మారెళ్ల మమత, నల్లమోతు మోహనరా వుల సమక్షంలో విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ముచ్చింతల నరసింహారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వెట్టి చాకిరి విముక్తి కోసం సాయుధ తెలంగాణ ఉద్యమంలో రావి నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన 11వ ఆంధ్రా మహానాడు సబలో పాల్గొని భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి అనేక నిర్బంధాలు ఎదుర్కొన్నారని ఆరోపించారు. రజక కుటుంబంలో జన్మించిన ఐలమ్మ ఆనాడు జాతి గర్వించదగ్గ కార ్యక్రమాలు చేసి వీరోచితంగా



పోరాడారని కులవృత్తి చేసుకుంటే కుటుంబం గడిచే పరిస్థితి లేకపోయినా అయిలమ్మ కుటుంబాన్ని కొందరు భూస్వాములు కుటుంబాన్ని నిర్బందించినా ఆమె నమ్మిన సిద్ధాంతాల కోసం మల్లు స్వరాజ్యం, బీమినేని నరసింహారెడ్డి దొడ్డి కొమరయ ్య సారద్యంలో పనిచేసి రజక జాతికి వన్నె తెచ్చారని పెద ్ద పెద్ద పట్టణాల్లో ఉండే విగ్రహాన్ని గ్రామస్తులు తనవంతు కర్తవ్యంగా విరాళాలు వేసుకుని విగ్రహాన్ని ఏర్పాటుచేసకోవడం అభినందనీ యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఆలపించిన గేయాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్, జివిఆర్, పావురాల కృష్ణయ్య, తాళ్లూరి రాములు (బుల్లి రాములు), ముచ్చింతల చెన్నయ్య, తాళ్లూరి నరసింహారావు, కొమ్రరాజుల శ్రీను, తాళ్లూరి దరగయ్య, రేగళ్ల సత్యం పాల్గొన్నారు.



తల్లాడలో.....

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూస్వామ్య పెట్టుబడిదారులపై వీరోచితంగా పోరాటం చేసిన రజక బిడ్డ చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి వేడుకలను వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. సిపిఎం ఆధ్వర్యంలో దొడ్డా కృష్ణయ్య భవన్‌లో పార్టీ సీనియర్ నాయకులు అయినాల రామలింగేశ్వరరావు అధ్వర్యంలో అయిలమ్మ చిత్రపటానికి పూలమాలలవేసి ఘనంగా నివాళులుఎ అర్పించారు. అలాగే టిఆర్ఎస్ పార్టీ నాయకులు పట్టణ రింగ్ సెంటర్‌లో అయిలమ్మ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులతోపాటు జివి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు అయిలమ్మ వీరోచిత పోరాటాలు స్ఫూర్తిగా తీసుకొని మరోసారి ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ప్రభుత్వాలపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.




## గణేష్ మండపం వద్ద అన్నదానం



*పెనుబల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త ::*

పెనుబల్లి ఎంప్లాయిస్ కాలనీలో గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని శనివారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో గత 11 రోజులుగా గణేష్ ఉత్స వాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, ప్రతి రోజు పూజా కార్యక్రమాలు చేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలతో గణేష్ మండపాలు భక్తులతో కళకళలాడుతున్నాయన్నారు. నిమజ్జనం సమయంలో కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలనికమిటీ సభ్యులకు సూచించారు.

## ఏటుకూరికి మాజీ మంత్రి తుమ్మల నివాళి

*పెనుబల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త ::*



బ్రహ్మాలకుంట గ్రామానికి చెందిన ఏటుకూరి నరసింహారావు వర్ధంతి కార్యక్రమానికి శనివారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు సీతారామారావు, కనగాల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి వీఆర్ఏ వినతి

*కల్లూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*



అసెంబ్లీలో పే స్కేల్ ఇస్తామని చెప్పి నేటికి రెండు సంవత్స రాలు గడుస్తున్నా నేటి వరకు హామి నెరవేర్చక పోవడంతో శనివారం వీఆర్ఏలు కల్లూరు ప్రధాన కేంద్రంలో రహదారిపై అంబేద్కర్ బొమ్మ వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సమ్మెకు సీపీఐ నాయకులు సంఘీభావం తెలిపారు.

## అన్నదానాన్ని ప్రారంభించిన డాక్టర్ మట్టా



*కల్లూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

గణేష్ నవరాత్రుల సందర్భంగా మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో జిల్లా టీఆర్ఎస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ శనివరాం ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని డాక్టర్ మట్టా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, మహిళలు, గణేష్ కమిటీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం



*తల్లాడ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10*

తల్లాడ మండలం రామానుజవరం గణేష్‌నవరాత్రులను పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని శీలం కోటారెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భక్తి శ్రద్దలతో వినాయకుడిని పూజించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా నిమజ్జనం జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర ్పంచ యన్నం శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు బొగ్గుల రామకిష్నారెడ్డి, తెరాస గ్రామ కమిటి అధ్యక్షులు కురిచేటి శ్రీకృష్ణ, శీలం బ్రహ్మారెడ్డి, జంగా వెంకటరెడ్డి, మహిళలు పాల్గొన్నారు

## 12న మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

*కామేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*



కామేపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ను ఈ నెల 12న మధ్యాహ్నం 2గంటలకు ఎంపీపీ బానోత్ సునీత అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ శనివారం తెలిపారు. సమావేశంలో శాఖల పనితీరును సమీక్షించి ప్రగతి నివేదికలను పరిశిలించడం జరుగుతుందని అన్నారు. మండల పరిధిలోని జడ్పీటీసీ సభ్యులు, కో ఆప్షన్ నెంబర్, సర్పంచులు, ఎంపీటీసీలు సకాలంలో పాల్గొనాలని కోరారు. మండల స్థాయి అధికారులు సమగ్ర సమాచారంతో పాటు ప్రగతి నివేదికలతో విధిగా హాజరు కావాలన్నారు. హజరు కానివారిపై క్రమశిక్షణా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## శ్రీరామ మందిరంలో డాక్టర్ మట్టా ప్రత్యేక పూజలు



*కల్లూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని బోడిమల్లేల గ్రామంలోని శ్రీరామ మందిరంలో జిల్లా టీఆర్ఎస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో డాక్టర్ మట్టా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, మహిళలు, గణేష్ కమిటీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల్లో సండ్ర పూజలు



*తల్లాడ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10*

తల్లాడ మండలం కేశవాపురం, మిట్టపల్లి గ్రామంలోని గణేష్ మండపాల వద్ద ఎంఎల్‌ఏ సండ్ర వెంకట వీరయ ్య ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. కమిటి యూత్ సభ ్యలు, ఎంఎల్‌ఏను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, తెరాస మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహనరెడ్డి, రైతు బందు మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్‌లాల్, వైరా వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు దూపాటి భద్రరాజు, సర్ప ంచులు తూము శ్రీనివాసరావు, వనిగండ్ల అలేఖ్య, అశోక్, గంగదేవిపాడు సొసైటీ ఉపాధ్యక్షులు తూము వీరభద్రరావు, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటి డైరక్టర నాయుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణ్‌రావు, కేశ్వాపురం ఉపసర్పంచ్ ఇజ్రాయేలు, నాయకులు చావ నాగేశ్వరరావు, అప్పారావు, పిచ్చయ్య, విష్ణు, రామారావు, శేషగిరిరావు, గోపాల్‌రావు, కృష్ణ, వనిగండ్ల మాధవరావు పాల్గొన్నారు

# ఘనంగా వినాయక నిమజ్జనోత్సవ వేడుకలు







*నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*

వినాయక చవితి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ముగింపు రోజైన శనివారం నేలకొండపల్లి నందు వివిద కూడళ్ళ, వీధులలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను పలు వాహనాల పై అందంగా అలంకరించి ఆయా వినాయక విగ్రహ ఉత్సవ కమిటీలు, భక్తులు గ్రామ వీధులలో ఊరేగింపుగా శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. జోరుగా కురుస్తున్న వర్షంను సైతం లెక్క చేయకుండా మేళ్ళతాళాలు, డప్పు

వాయిద్యాలు, కోలాట బృందాలతో, బాణా సంచా పేలుళ్ళ మధ్య భక్తులు నృత్యాలు చేస్తూ గులాలు, రంగులు చల్లుకుంటూ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు. గణపతి బప్పా మోరియా, గణేష్ మహరాజ్‌కీ జై అంటూ భక్తులు, పిల్లలు, యువతి, యువకులు నినాదాలు చేస్తూ అత్యంత ఉత్సాహం గా నిమజ్జనోత్సవ వేడుకలలో డ్యాన్స్‌లు చేసారు. భక్తులకు పులిహోర పంపిణీ చేసారు. అనంతరం, వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవంలో భాగంగా కొందరు వినాయక విగ్రహాలను నేలకొండపల్లి గ్రామ వద్ద గల కత్తువలోను, ముజ్జుగూడెం గ్రామం వద్ద గల బాలసముద్రం చెరువులోను, మరి కొందరు సాగర్ కాలువ జలాలోను నిమజ్జనం చేసారు. అలాగే, మండలంలోని వివిద గ్రామాలలో కూడా భక్తులు అత్యంత ఘన ంగా వినాయక

# ఏఐటియుసి మహాసభలను విజయవంతం చేయండి



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*

ఈ నెల 25వ తేదీన నేలకొండపల్లి నందు ఏఐటియుసి జిల్లా 16వ మహసభలను నిర్వహించనున్నట్లు ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.జి.క్లెమెంట్ వెల్లడించారు శనివారం ఇక్కడ ఈమహసభల ఆహ్వాన సంఘం సమావేశంలో మాట్లాడుతూ నేలకొండపల్లి ప్రాంతంలో మహసభలు జరుపుకోవడం కార్మికవర్గ అభ్యున్నతికి, భవిష్యత్‌కు బాటలు వేసేందుకు ఎంతో దోహదపడతాయని చెప్పారు. మహసభల నిర్వహణ ఆహ్వాన సంఘంను ఎను న్నకున్నారు. ఈ మహసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడుగా మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు, ప్రధాన కార్యదర్శిగా తోట రామాంజనేయులు, ఉపాధ్యక్షులుగా గుండెపొంగు మల్లేష్, నాగవల్లి బ్రహ్మం, మామిడి ఉపేందర్, లింగం నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా భూక్య పాపారావు, పులిపాటి మురళీరెడ్డి, పోలంపల్లి నారాయణ, కోశాధికారిగా కనకబండి సీతారాములుతో పాటు మరొక పద్దెనిమిది మందిని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు గాదె లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు రావుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ శోభాయాత్ర నిమజ్జనం





*కూసుమంచి ప్రభాతవార్త*

గణపతి నవరాత్రుల్లో భాగంగా 10 రోజులపాటు పూజలందుకొని 11వ రోజు నిమజ్జన కార్యక్రమంలో మండలంలోని భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నవరాత్రుల్లో భాగంగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం గణపయ్యకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలో సుమారు 100కి పైగా గణపతి విగ్రహాలను ఏర్పాటు చేశారు. కాగా శనివారం నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు కోలాహలంగా నిర్వహించారు. డప్పులు, మేళ తాళాలతో డ్యాన్సులతో గణనాథున్ని గంగమ్మ ఒడిలోకి చేరవేశారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. అధికారులు నిమజ్జనం కార్యక్రమానికి ఎటువంటి అవాంతరం లేకుండా క్రేన్లు ఏర్పాటు చేయడంతో పాటు కూసుమంచి గ్రామ సర్పంచ్ భక్తులు నీటిలో దిగకుండా స్నానం చేయడానికి చెరువు అలుగుల వద్ద ప్రత్యేకంగా షవర్లు ఏర్పాటు చేశారు. నిమజ్జన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చెన్న మోహన్, ఎంపిటిసి మాదాసు ఉపేందర్, తహశీల్దార్ మీనన్, ఎంపిడిఓ కరుణాకర్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఏడీఈ కోక్యానాయక్, పంచాయతీ సెక్రటరీలు నరేష్, రమేష్, శంకర్, కూసుమంచి ఎస్.ఐ. సందీప్, ఫైర్ సిబ్బంది, పాలేరు నవోదయ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాటంలో ఐలమ్మ వీరోచిత పోరాటం



*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*

భూమి కోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్పూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక వీరనారి చాకలి ఐలమ్మ అని రజక సంఘం జిల్లా నాయకులు పసలాది ముతనతయ్య, గోకినపల్లి సత్యంలు శనివారం పేర్కొన్నారు. పిండిప్రోలు గ్రామంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమ్మకోమటి నాగేశ్వరరావు, పులుగుజ్జు వెంకటేశ్వర్లు, పరికపల్లి చంద్రశేఖర్, కాంపాటి బాబురావు, పప్పుల ఉపేందర్, గోకినపల్లి సరోజిని, రాజు,నవీన్, పాల్గొన్నారు.

## బీఎస్పీ పాలేరు నియోజకవర్గం అధ్యక్షులుగా రమేష్

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*

బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) పాలేరు నియోజకవర్గం అధ్యక్షులుగా



బచ్చోడు గ్రామానికి చెందిన ఎన్నబోయిన రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. శనివారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అల్లిక వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో ఎన్నుకున్నారు. రమేష్ మాట్లాడుతూ. బహుజన రాజ్య స్దాపనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.75వ స్వాతంత్ర్య భారతదేశంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఏ పార్టీ నియోజకవర్గ అద్యక్షులుగా నియమించలేదని గుర్తు చేశారు. పాలేరు నియోజకవర్గంలో నీలి జెండా ఎగురవేయటమే నా లక్ష్యమని, అందుకు నియోజకవర్గంలో ఉననన ఎస్సీ, ఎస్టీ, బీసీ ముస్లీం మైనార్టీలు ఏకమై బహుజన రాజ్యాన్ని సాధించుకోవాలని కోరారు. నియోజకవర్గ బాధ్యతలు ఇచ్చినందుకు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలపొంగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపోరాటాలు జరపాలి



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*

వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్పూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహించాలని మండల సిపిఎం నాయకుడు ఏటుకూరి రామారావు పిలుపు నిచ్చారు. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై ప్రజలు ఉద్యమించాలని ఆయన చెప్పారు. శనివారం తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 37వ వర్దంతిని ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్రపటంకు పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రజక వృత్తి దారుల సంఘం జిల్లా నాయకుడు పెద్దిరాజు నర్సయ్యలు చాకలి ఐలమ్మ సాగించిన ఉద్యమ పోరాటాలను వారు కొనియాడారు. మూటాపురం నందు ఐద్వా సంఘం నాయకురాలు బెల్లం లక్ష్మి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్దంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పగిడికత్తుల నాగేశ్వరరావు, డేగల వెంకటేశ్వరరావు, సామాల మల్లిఖార్జునరావు, మందడి ప్రకాశరావు, కొప్పుల జానకమ్మ, నాగరాజు, శ్యామలేటి పద్మ, వీరమణి, పుణ్యవతి, నిర్మల, లక్ష్మి, భాగ్యమ్మ, విజయమ్మ, సరోజినీ, వజ్రం పాల్గొన్నారు.

## దొరల పాలనపై పోరాడిన ధీర వనిత ఐలమ్మ

*కూసుమంచి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*



నిజాం రజాకార్లకు, దేశ్‌ముఖ్ దొరలకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజలకు బ ా సా్ వ ు ల భూములను పంచిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని రజక సంఘం నాయకులు అన్నారు. శనివారం చిట్యాల ఐలమ్మ వర్థంతి వేడుకలను కూసుమంచి మండల కేంద్రంలో రజక సంఘం జిల్లా నాయకుడు కొక్కిరేణి వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె పోరాట స్పూర్తితోనే మలిదశ తెలంగాణ పోరాటం కొనసాగించి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అందుకోసమే ఆమె వర్ధంతి, జయంతిలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కొక్కిరేణి వీరన్న, జి.శ్రీను, కొక్కిరేణి గురవయ్య, ఆర్.వెంకన్న, కొక్కిరేణి వీరభద్రం పాల్గొన్నారు.

## నెహ్రూసెంటర్‌లో అన్నదానం

*ముదిగొండ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*



వల్లబి గ్రామంలో నెహ్రూ సెంటర్‌లో ఏర్పాటు చేసినటువంటి గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా శనివారం అన్నదాన కార్యక్రమం రైతు సమన్వయ సమితి అద్యక్షులు పోట్ల వెంకటప్రసాద్‌రావు, గ్రామ సర్పంచ్ పోట్ల కృష్ణకుమారిల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమం మాజీ ఏఎంసీ డైరెక్టర్ బిక్షాల ధనమూర్తి, రైతు కన్వీనర్ ఏనుగుల బాబురావు, మాజీ ఎంపీటీసీ షేక్ మస్తాన్‌బి, మన్యం గోపాలరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్ పేరుతో అక్రమ వసూళ్లు

**-అనర్హులకు పెన్షన్లు..అర్హులకు బెదిరింపులు**

**-అమాయక ప్రజల వద్ద నుంచి**

**డబ్బులు దండుకుంటున్న వైనం**

*మణుగూరు రూరల్,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గాంధీబొమ్మసెంటర్, శివలింగాపురం, శేషగిరినగర్, చేవలమార్కెట్, ఆదర్శనగర్, సుందరయ్యనగర్ తదితర ప్రాంతాలలో ఆసరా పెన్షన్ల పేరుతో కొంతమంది మున్సిపల్ కార్యాలయ సిబ్బంది అక్రమ వసూలు చేస్తున్నట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిరుపేద ప్రజలకు ఆర్థికంగా అండగా ఉండాలనే ఆసరా పెన్షన్లు అందజేస్తుంటే కొంతమంది అక్రమార్కులు ఇదే ఆసరాగా చేసుకుని అమాయక ప్రజల అమాయకత్వాన్ని సొమ్ము చేసుకుని డబ్బులు దండుకున్నట్లు తెలుస్తోంది. గాంధీబొమ్మ సెంటర్,శేషగిరినగర్ పలు ఏరియాలలో చాలామంది అనర్హులు రిటైర్డ్ సింగరేణి కార్మికులకు,బడాబాబులకు ఆసరా పెన్షన్లు మంజూరు అయినట్లు తెలియ వచ్చింది. అయితే ఇది కూడా అక్రమార్కులకు కలిసి వచ్చింది వారికి కూడా కార్డులు మంజూరు చేస్తూ..భారీ మొత్తంలో డబ్బులు తీసుకుంటున్నట్లు సమాచారం. ఇది ఇలా ఉంటే మరి కొందరు అర్హులైన పెన్షన్ దారులు (వికలాంగులు)తమకు పెన్షన్లు రాలేదని ఆవేదన వ్యక్త చేస్తుండగా వారికి అన్ని వసతులు ఉన్నాయని పెన్షన్లకు మీరు అనర్హులు అన్ని సంబంధిత కార్యాలయ సిబ్బంది బెదిరింపులకు గురిచేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు అక్రమార్కులపై దృష్టి సారించి..ఆసరా పెన్షన్లకు అర్హులు అయిన పేద ప్రజలు లబ్ధిపొందేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు,ప్రజా సంఘాల వారు కోరుతున్నారు.

# ఆరోగ్యమైన విద్యే ప్రభుత్వ లక్ష్యం

**గురుకులాల పరిశుభ్రత, ఆరోగ్యం బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బందిదే**

**వంటశాల, డైనింగ్ స్టోర్ రూమ్ పరిశీలన**

**విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన మంత్రి పువ్వాడ**

*ప్రభాతవార్త ఖమ్మం సెప్టెంబర్ 10*



ఆరోగ్యకరమైన పరిశుభ్రమైన గురుకుల విద్యాలయాలను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన స్వచ్ఛ గురుకుల్ వారోత్సవాల్లో భాగంగా ఖమ్మం నగరం ఎన్నెస్పీ క్యాంపులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్.సి.సి. విద్యార్థినిలు, మంత్రి పువ్వాడకు సాదర స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. ఎడతెరిపి లేకుండా వానలు కురుస్తుండటం, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా గురుకుల విద్యార్థులకు డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, డయేరియా, ఫుడ్ పాయిజనింగ్, వైరల్ జ్వరాలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గురుకులాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారుల నుంచి అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అత్యధిక గురుకులాలు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని తెలిపారు. గురుకుల పాఠశాలలో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధతో విద్యను అందించి వారి ఉన్నతికి ప్రభుత్వమే బాధ్యత తీసుకుంటుందన్నారు. గురుకుల పాఠశాలలో ఒక్కో విద్యార్థికి రూ.1.20లక్షలు ఖర్చు చేస్తుందన్నారు. అక్టోబర్ నెలలో రాష్ట్రంలో మరో 33 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కళాశాల సిబ్బంది భోజనం వసతి విషయాల్లో నిర్లక్ష్యం వహించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులు తప్పక పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్య క్రమాలను ఉపయోగించు కోవాలన్నారు. స్వచ్ఛ స్ఫూర్తి నిత్యం కొనసాగాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన గురుకుల విద్యాలయాలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా స్వచ్ఛ గురుకుల ఉద్యమాన్ని నిర్వహించాలని, ఈ స్ఫూర్తి నిత్యం కొనసాగాలని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఇకపై గురుకుల విద్యార్థుల ఆరోగ్య, విద్యార్థుల ప్రవర్తన, చదువు తదితర విషయాలపై ప్రభుత్వం ప్రోగ్రెస్ సిద్ధం చేయనుందని తెలిపారు. ఇంటి నుంచి గురుకులానికి వచ్చే ప్రతి విద్యార్థికి హెల్త్ స్క్రీనింగ్ ఏర్పాటు చేసి వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతుందని, గురుకులాల్లో విద్యార్థుల పర్యవేక్షణ కోసం 24 గంటలు ఏఎన్ఎంతో పాటు వార్డెన్ అందుబాటులో ఉంటారని చెప్పారు. అనంతరం వంటశాల, డైనింగ్ స్టోర్‌రూంను పరిశీలించారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి సహపక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జాయింట్ సెక్రటరీ శారద, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా, ఆర్‌సిఒ ప్రత్యూష, ప్రిన్సిపాల్ చావా జ్యోతి, కార్పొరేటర్ శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా**

**ప్రభుత్వ విప్, పినపాక**

**ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10:*



ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎండీ షబాన, ఎండీ రషీద్, నాంపల్లి రమణల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు టీఆర్ఎస్ పార్టీలో చేరడంతో వారికి గులాబీ కండువా కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నార్నారని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా టీఆర్ఎస్ పార్టీ కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వర్‌రావు, మణుగూరు మండల, పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, కోటా శ్రీనివాసరావు, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు బొలిశెట్టి నవీన్, రామిడి రాంరెడ్డి, తుంగల చంద్రకళ, పాకాల రమాదేవి, జావీద్‌పాషా పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట

# స్ఫూర్తే యువతకు ఆదర్శం

**చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించిన**

**మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

*ప్రభాతవార్త ఖమ్మం సెప్టెంబర్ 10*



భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మ అని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరం ధర్నాచౌక్‌లోని ఐలమ్మ విగ్రహానికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మలిదశ ఉద్యమానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనకు ఆదర్శమన్నారు. విస్నూర్ దేశ్‌ముఖ్‌ల ఆగడాలను ఎదిరించి రైతాంగ సాయుధ పోరాటంలో రజాకార్ల గుండెల్లో దడ పుట్టించిన ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఆనాడు రజకులు నివసించే గ్రామీణ ప్రాంతంలో భూస్వాములకు ఉచితంగా వెట్టిచాకిరీ చేసే వారని, వెట్టిచాకిరి చేయకపోతే రజకుల పైన దౌర్జన్యాలు చేసేవారని, వాటిని కళ్లారా చూసిన ఐలమ్మ వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పెద్దఎత్తున పోరాడి విముక్తి కల్పించిన ఘనత వీరనారి ఐలమ్మదేనని కొనియాడారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ విజయ్, కార్పొరేటర్ కమర్తపు మురళి, తెరాస నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, జక్కుల వెంకట రమణ, కణతాల నర్సింహారావు, షకీనా తదితరులు ఉన్నారు.

# ఏరియాలో 103 శాతం బొగ్గు ఉత్పత్తి

**- వివరాలు వెల్లడించిన**

**జీఎం జక్కం రమేష్**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*




సింగరేణి కొత్తగూడెం ఏరియాకు ఈ ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ నెలకు నిర్దేశించిన 8.34 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం, ఈ నెల 9వ తేదీ వరకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 2.56 లక్షల టన్నుల ఉత్పత్తికిగాను 2.64 లక్షల టన్నుల ఉత్పత్తి చేసి 103 శాతం ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జీఎం జక్కం రమేష్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 2022-23 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ 9వ తేదీ వరకు 53.71 లక్షల టన్నులకు గాను 48.40 లక్షల టన్నుల ఉత్పత్తి చేసి 90 శాతంతో ఉన్నామన్నారు. రోడ్డు, రైలు మార్గం ద్వారా 2.90 లక్షల టన్నులు, ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ 9వ తేదీ వరకు 51.31 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని అన్నారు. ఎస్ఓటు జీఎం రమేష్, ఏరియా ఇంజనీర్ రఘురామిరెడ్డి, ఏజీఎం సూర్యనారాయణ, డీజీఎం సామ్యూల్ సుధాకర్, డీజీఎం యోహాను, ఆర్‌సీహెచ్‌పీ డీజీఎం వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.